ANDHRA JYOTI Vijayawada, Regd. No. H 543

ఉదయం 122057 ★★ Telephone 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

కొత్తరకం "డిటెక్టివ్"

మ్యూనిచ్, ఏప్రిల్ 12— ఇక్కడ ఒకకొత్తరకం "డిటెక్టివ్" బయలుదేరాడు. దొంగలకుగల కొన్ని అలవాట్లను పురస్కరించుకుని, ఈ డిటెక్టివ్ వారిని పట్టుకుంటాడు. ఆ డిటెక్టివ్ మరెవ్వరో కాదు-ఒక విద్యుత్ యంత్రం. దొంగ తనంచేస్తున్న ఒక దొంగ పొగాకు నమిలి అక్కడ ఉమ్మివేశాడు. పాతనేరస్తుల వివరాలన్నీగల వదిహేడువందల కార్డులను ఈ యంత్రంలో వేయగా, పొగాకు నమలడం అలవాటుగల ఆ దొంగ పేరు, ఊరు గల కార్డును ఈ యంత్రం బయటకు తీసి ఆ టీతో దొంగ పట్టబడ్డాడు.

నంపుటి 6 :: సంచిక 279 | విజయవాడ, ఏప్రిల్ 13, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

ఆంధ్రప్రదేశ్‌కు తొమ్మిది లక్షల టన్నుల అమోనియం సల్ఫేట్

అధికాహారోత్పత్తి సాధన దృష్ట్యా ఈఏడాది లభించనున్నట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12—

అధికాహారోత్పత్తి సాధనకై ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌కు సుమారు తొమ్మిది లక్షల టన్నుల అమోనియం సల్ఫేట్ లభించగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన తర్వాత నేడు ముఖ్యమంత్రి పత్రికలవారితో మాట్లాడుతూ ఈ రసాయనిక ఎరువు కోటా మన అవసరాలకంటె సుమారు 15 లక్షల టన్నులు తక్కువ అయినా, గత సంవత్సరం కేటాయించిన దానికంటే నూటికి 50 వంతులు వరకు ఎక్కువన్నారు.

క్రిందటి సంవత్సరం సుమారు ఆరు లక్షల టన్నుల ఎరువులు కేటాయించగా వాస్తవానికి సుమారు మూడున్నర లక్షల టన్నులు మాత్రమే అందిన వన్నారు.

ఈ ఏడాది మొత్తం తొమ్మిది లక్షల టన్నుల ఎరువును సరఫరా చేయడానికి కేంద్రం హామీ యిచ్చినదని చెప్పారు.

వ్యవసాయదారులు వినియోగించుకొనడానికి వీలుగా వసంతకాలంలో వీటిని సరఫరా చేయడానికి కేంద్రమంత్రిత్వశాఖ హామీ యిచ్చినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ ఏడాది రాష్ట్రంలో సుమారు ఆరు లక్షల ఎకరాలలో హెక్టు దిగుబడి నిచ్చే వరివంట రకాలు ఉత్పత్తి కాగలవని, మరి లక్ష ఎకరాలలో జొన్న పండించడం జరుగుతుందని ఆయన అన్నారు.

రైతులకు వసంతకాలంలో సరఫరా సౌకర్యాలు కలిగించవలసిన అవసరాన్ని తాము కేంద్రానికి వివరించినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు సరఫరా సౌకర్యాల నిమిత్తం కావలసిన 200 కోట్ల రూపాయలలో రాష్ట్రప్రభుత్వం నాలుగవ వంతు మాత్రమే అందజేయగలుగుతున్నదని, పైగా ఈనామమాత్రపు సరఫరాసౌకర్యాలైనా పలుకుబడిగల పెద్ద భూస్వాములు మాత్రమే పొందుకున్నారన్న భావం వున్నదని అన్నారు.

ఈ కారణంగా చిన్నరైతులనుసయితం దృష్టిలో పెట్టుకుండా పుండే నిమిత్తం హెచ్చుగా సరఫరా సదుపాయాలు కలిగించాలని ఆయన కోరారు.

ఎరువు సరఫరా సౌకర్యాలు లేకుండానే బహుళార్థ సంఘాలు సమర్థంగా పనిచేయకుండానున్న మెట్టప్రాంతాలలో రైతులకు సరఫరా సౌకర్యాలు కలిగించే నిమిత్తం వ్యవసాయ ఎరువు సంస్థను నెలకొల్పే విషయాన్ని గురించి తానుఆలోచిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ఒక ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ వంశధార ప్రాజెక్టును త్వరలో ప్లానింగ్ కమిషన్ మంజూరుచేయగలదని త్వరలో 26 వేల ఎకరాలకు నీటిపారుదల సదుపాయం కలిగించడానికి వీలుగా రెండు కోట్ల రూపాయల ఖర్చుతో పిరిడి బరాజ్ పని ప్రారంభించగలమని తాను ఆశిస్తున్నానన్నారు.

గ్రామీణ పరిశ్రమలకు తోడ్పడడానికి ప్రతి పంచాయతి యూనియన్‌లో ఒక ఇంజనీరింగ్ వర్క్‌షాప్ నంస్థాపన విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని మద్రాసు మంత్రి శ్రీ వెంకట్రామన్ తెలియజేశారు.

మెట్టప్రాంతాలకోసం వ్యవసాయ పరపతి సంస్థ ఏర్పాటుకు తాను యోచిస్తున్నట్టు వివరణ

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ

అల్విన్ మెటల్ వర్క్సుకు అప్పగించాలని ప్రభుత్వయోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని అల్విన్ మెటల్ వర్క్సు కంపెనీకి అప్పగించే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ వ్యవహారాలను గురించి తాను ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినప్పుడు ఆ కంపెనీని తీసుకొనవలసిందిగా రక్షణ మంత్రిత్వ శాఖను కోరాలని వారు సూచించారని ముఖ్యమంత్రి చెప్పారు.

అందుకు రక్షణ శాఖ అంగీకరించనిపక్షంలో రాష్ట్ర ప్రయోజనానికి గణనీయమైన వాటాఉగల అల్విన్ మెటల్ వర్క్సును కోరాలన్నీ కూడా సూచించడం జరిగినదని ఆయన అన్నారు.

ఈ విషయంలో రక్షణ మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయానికి రావడానికి చాలా జాప్యం జరుగుతుందని తాను అభిప్రాయ పడినానని ముఖ్యమంత్రి అన్నారు. అందువల్ల రిపబ్లిక్ ఫోర్జ్‌ని అల్విన్ మెటల్ వర్క్సుకు అప్పగించే విషయాన్ని గురించి తాము పరిశీలిస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

ఇండియా, ఫ్రాన్సుల మధ్య ప్రస్తుతం అమలులో వున్న వాణిజ్య ఒడంబడికను మరొక ఏడాది పొడిగించే ఒప్పందంపై ఫ్రెంచి ప్రతినిధి శ్రీ లాపత్రే (ఎడమవైపు) కేంద్ర వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ డి కె శ్రీనివాసాచార్ ఢిల్లీలో సంతకాలు చేస్తున్న దృశ్యం

ఏటా అదనంగా 30 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

— డాక్టర్ కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

దేశంలో భారీఎత్తున విద్యుత్ సౌకర్యాల అభివృద్ధికి బృహత్తర పథకాన్ని అమలుచేసే వ్యవస్థను రూపొందించడానికై ఒక సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు నేడు లోకసభలో వెల్లడించారు.

వచ్చే 15 సంవత్సరాలలో దేశంలో విద్యుదుత్పాదన శక్తి నీటా 30 లక్షల కిలోవాట్ల మేరకు పెరుగగలదని, 1980 నాటికి ఉత్పాదక శక్తిని ఆరుకోట్ల కిలోవాట్లకు పెంచడం ఈ అభివృద్ధి పథకాల లక్ష్యమని ఆయన వివరించారు. ప్రస్తుతంవున్న 110 లక్షల కిలోవాట్ల ఉత్పాదకశక్తిని దశాబ్ద వ్యవధిలో రెట్టింపు చేయడం లక్ష్యంగా పేర్కొనబడింది.

తృతీయ ప్రణాళిక అయిదు సంవత్సరాలలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రంగాలలో సాధించిన అభివృద్ధి పెనుక ఏనుంవత్సరంలోను లేనంతగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ బడ్జెట్ అంచనాలపై సభలో జరిగిన చర్చకు జవాబిస్తూ డాక్టర్ రావు పై విషయాలు వెల్లడించారు.

గత సంవత్సరం తన శాఖ బడ్జెట్ వద్దు లప్పుడు గుర్తించిన జవాబుదారీ సందర్భంలో 1965-66 లో 30 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలను కల్పించడం, 30 లక్షల కిలోవాట్ల ఉత్పత్తిని సాధించడం లక్ష్యంగా పేర్కొన్నవని, 1966 మార్చి నెలాఖరుకు 20 లక్షల ఎకరాలకు అదనంగా ఇరిగేషన్ సౌకర్యాల కల్పన జరిగిందని, జూన్ నెలాఖరుకు మరి పదిలక్షల ఎకరాలకు ఈ సౌకర్యాల కల్పన జరుగగలదని డాక్టర్ రావు అన్నారు. ఏప్రిల్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద అరు లక్షల ఎకరాలకు, మహానది డెల్టాలోను, కోసీ ప్రాజెక్టు క్రింద మరి నాలుగులక్షల ఎకరాలకు నీటి సౌకర్యాల కల్పన జరుగగలదని ఆయన అన్నారు.

విద్యుదుత్పాదక శక్తి

విద్యుచ్ఛక్తి విషయాన్ని డాక్టర్ రావు ప్రస్తావించి 1966 మార్చినాటికి విద్యుదుత్పాదన శక్తిని 20 లక్షల కిలోవాట్లమేరకు హెచ్చించబడినదని, ఒక నెల, పై నెలలలో మరి అయిదు లక్షల కిలోవాట్ల ఉత్పాదక శక్తిని సమకూర్చుకొనగలమని అన్నారు.

మన దేశానికి ఉద్దేశించిన జనరేటర్లను, పరికరాలను పాకిస్తాన్ నిలిపివేయకుండా వున్నపక్షంలో ఈపాటికి మరి అయిదు లక్షల కిలోవాట్ల ఉత్పాదక శక్తిని సాధించి వుండేవారమని ఆయన అన్నారు. పాకిస్తాన్ చర్య పరిణామంగా తాల్చార్, ఎగువపేరు, బారాపేలలో ఇనుపెండ్ల స్థాపన నిలచిపోయిన పని ఆయన అన్నారు.

రాయలసీమలో క్షామ పరిస్థితి

సత్వరచర్యలు గైకొనాలని లోకసభలో విధ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12. గ్రామీణ విద్యుదీకరణ పురోగతి మందకొడిగా వున్నదని, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ పద్దులపై నిన్న లోకసభలో అసంపూర్తిగా జరిగిన చర్చ సందర్భంలో కాంగ్రెసు,స్వతంత్ర పార్టీలకు చెందిన సభ్యులు విమర్శించారు.

చర్చను శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి (స్వతంత్ర పార్టీ - ఆంధ్ర) ప్రారంభిస్తూ వర్షాలద్వారా నీరు పుష్కలంగా లభించే ప్రాంతాలలో వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆనకట్టలు నిర్మిస్తున్నారని ఆక్షేపించారు.

రాయలసీమలో ప్రజలు అనేక అగచాట్లు పడుతున్నారని, ఒక ప్రక్క దొకాకొవంటి పెద్ద పరిశ్రమలకు లెక్కలేనంత సొమ్ము ఖర్చుచేస్తూ, మరొక ప్రక్క దుర్గి క్షామ ప్రాంతాల అవసరాలను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ "ఆటవిక" విధానాలను బహిర్గతం చేయడంలేదా అని ఆయన ప్రశ్నించారు.

రాయలసీమలో ఆహార పరిస్థితి

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులతో నేడే ముఖ్యమంత్రి చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 12—గుంటూరు, కృష్ణా జిల్లాల పర్యటనకు బయలుదేరడానికి ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు సాయంత్రం రాయలసీమ ఆహార పరిస్థితిని గురించి ఉద్యోగులతో చర్చలు జరుపుతారు.

దుర్భిక్ష ప్రాంతాలకు ఎట్టి అంతరాయం లేకుండా, ఆహారధాన్యాలు సక్రమంగా సరఫరా అవడానికి తగిన ఏర్పాట్లు చేయగలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికల వారితో చెప్పారు.

రానున్న జనరల్ ఎన్నికలకు వారం రోజుల కార్యక్రమం

ఫిబ్రవరి 19, 26 తేదీల మధ్య పోలింగ్ పూర్తి చేయాలని అధికారుల నిర్ణయం

అదనంగా 15వేల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

పచ్చమరి, ఏప్రిల్ 12—

రానున్న జనరల్ ఎన్నికలలో మొత్తం పోలింగ్‌ను ఒక వారం రోజులలోనే నిర్వహించాలని చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం చేసిన సూచనను ఇక్కడ అధికారుల స్థాయిని జరుగుతున్న సమావేశం ఆమోదించింది.

ఈ సమావేశంలో 16 రాష్ట్రాల, తొమ్మిది కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారులు పాల్గొంటున్నారు.

కిందటి జనరల్ ఎన్నికలలో మొత్తం పోలింగ్‌ను పూర్తిచేయడానికి పదిరోజులు పట్టింది.

ఫిబ్రవరి 19 నుంచి 26వ తేదీలోగా మొత్తం పోలింగ్‌ను నిర్వహించాలని శ్రీ సుందరం చేసిన మరొక ప్రతిపాదనను కూడా ఎన్నికల ప్రధానోద్యోగులు అంగీకరించారు.

ప్రతి లోకసభ నియోజకవర్గంలో ఒకేరోజునను, ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో రెండురోజులలోను పోలింగ్‌ను పూర్తి చేయాలన్న చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ చేసిన సూచనను కూడా ఈ సమావేశం పరిశీలించింది. పార్లమెంటరీ నియోజక వర్గాలలో మొదటి రోజు పోలింగ్‌కు, రెండవ రోజు, పోలింగ్‌కు మధ్య ఒకటి, రెండు రోజుల ఎడం వుండాలని కొంతమంది సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయంతో కమిషనర్ ఏకీభవించారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో వోటర్ల సౌకర్యార్థం అదనంగా 15వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం నిర్ణయించింది. దీనితో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య రెండున్నరలక్షల వరకు పెరుగుతుంది.

వోటర్ల జాబితాలు నిర్దుష్టంగా వుండేటట్టు చూడడానికి సకల జాగ్రత్తలను గైకొనాలని శ్రీ సుందరం ఉద్బోధించారు. ఇందు నిమిత్తం నిబంధనలలో కొన్ని మార్పులు చేయనున్నట్టుకూడా ఆయన మాటాడారు.

శ్రీ దినేష్ సింగ్ వివరించారు.

మైకేల్ స్కాట్‌ది పరిపాలక దృష్టిగా కానవస్తున్నదని, దాన్ని ప్రభుత్వం ఆమోదించ లేదని మంత్రి వివరించారు.

మైకేల్ స్కాట్ పై చర్య

నాగ నాయకులతో చర్చలు ముగిసిన తర్వాత ప్రభుత్వం పునఃపరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 —

అజ్ఞాత నాగనాయకులతో ప్రస్తుతం జరుగుతున్న చర్చలు ముగిసిన తర్వాత రివరెండ్ మైకేల్ స్కాట్ పై తీసుకొనవలసిన చర్యలను గురించి ప్రభుత్వం పునఃపరిశీలించగలదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో చెప్పారు.

నాగ సమస్యపై బర్మా సమితి మైకేల్ స్కాట్ వ్రాసిన లేఖను గురించి, నాగ విద్రోహులు బర్మా భూభాగంలో ప్రవేశించడం కూడా నిరోధిస్తున్నందుకు బర్మా ప్రభుత్వానికి "నిరసన" తెలిపిన విషయాన్ని గురించి సభ్యులు తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.

నాగ సమస్యపై ఇండియా వ్యతిరేక వైఖరితోను, పాక్షిక దృష్టితోను వ్యవహరిస్తున్నందుకు రివరెండ్ స్కాట్‌ను ఇండియా నుంచి బహిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు.

శ్రీ స్వర్ణసింగ్ పలువురు ప్రశ్నలకు సమాధానం చెబుతూ నాగభూమిపై సమితిహక్కును ఇండియా గుర్తించలేదని ఈ విషయాన్ని వారికి స్పష్టంచేయడం జరిగినదని అన్నారు. రివరెండ్ స్కాట్‌లేఖపై బర్మాప్రభుత్వ సమితి గాని, బర్మా ప్రభుత్వంగాని ఎట్టి చర్య తీసుకొనలేదని ఆయన అన్నారు.

మైకేల్ స్కాట్ చర్య బర్మా ప్రభుత్వానికి ఇష్టంలేకుండా కాబట్టి అందులో ఎట్టి ప్రభుత్వం అనుమతించబోదని ప్రమాదం లేదని ఆయన అన్నారు.

నాగసమస్యను అంతర్జాతీయ సమస్యగా చేయడానికి రివరెండ్ స్కాట్ చేసిన ప్రయత్నాలు, ఈ సందర్భంలో ఇటీవల లండన్ నుంచి ఆయన వ్రాసిన లేఖ విషయాన్ని శ్రీ హెచ్. సి. మాథుర్, మరికొంతమంది సభ్యులు అల్పవ్యవధి ప్రశ్నద్వారా లోకసభలో ప్రస్తావించారు.

మైకేల్ స్కాట్ "కవ్వింపు వైఖరి"ని గురించి శ్రీ మాథుర్ ప్రశ్నిస్తూ, ఆయన చర్యలు శాంతి సంఘం సభ్యునిగా ఎంతవరకు సమంజసమైనవో తాను తెలుసుకొనగోరుతున్నానని అన్నారు.

మైకేల్ స్కాట్ వ్రాసిన లేఖ విషయం ప్రభుత్వానికి తెలుసునని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

అయితే అతని వైఖరి ఏమిటో ప్రభుత్వానికి తెలియదని, ఇది అంతరంగిక సమస్య కాబట్టి దీన్ని అంతర్జాతీయ సమస్య చేయడానికి ప్రభుత్వం అనుమతించబోదని శ్రీ దినేష్ సింగ్ వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బందికి స్టోర్సులు

సమష్టిగా స్థాపించే సమస్యపై పరిశీలన: ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12—

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కలిపి వినిమయదారుల కోఆపరేటివ్ స్టోర్సును నెలకొల్పాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేటి నాయంత్రం ఇక్కడ ఈ విషయాన్ని వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో నడుస్తున్న కేంద్ర సంక్షేమ సంఘ బహుమతి ప్రదానోత్సవానికి అధ్యక్షత వహిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి ఉద్యోగుల వేతనం, కరువుభత్యాలు మొదలైన విషయాలకు సంబంధించి ఆందోళన దృష్టిని విడనాడి ఆర్థిక, సాంఘిక అభివృద్ధి చర్యలకు గైకొనాలని హితవు చెప్పారు.

ప్రభుత్వోద్యోగులు మామూలు వ్యాపారులకంటే కోఆపరేటివ్ స్టోర్సును బాగా నడపగలరని తాను నమ్ముతున్నట్టు డాక్టర్ రెడ్డి అన్నారు.

ఉద్యోగులు తమ సంఘాలను సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే విధంగా మార్చుకునే సమయం వచ్చిందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య కేవల దృక్పథాన్ని అవలంబించడం తెగల మనస్తత్వానికి సంబంధించిందని ఆయన అన్నారు.

ఉద్యోగులు ఎదుర్కొంటున్న వేతనాలు, కరువుభత్యాలు మొదలైన సమస్యలపట్ల మానవతా దృక్పథంతోను, వాస్తవపద్ధతితోను వ్యవహరించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి అన్నారు. ఆందోళన దృక్పథం కంటె ఇదేచాలా మంచిదని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రిత్వ శాఖల వివిధ భాగాలు పోటీపడుతూ ఉండాలని డాక్టర్ రెడ్డి సూచించుతూ ఉన్నత పదవులలో ఉన్నవారు దీనికి విముఖత ఎందుకు చూపుతున్నారో అర్థం కాకుండా ఉన్నదని అన్నారు.

హైదరాబాద్ కేంద్ర కార్యాలయాలు స్థాపించడానికి అదర్శవంతమైన ప్రదేశమని దీనిని దేశానికి రెండవ రాజధానిగా ఆమోదించుతారని తాను ఆశిస్తున్నట్టు డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఉద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యాలు మొదలైనవి కల్పించే విషయాన్ని పరిశీలించగలమని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ఉద్యోగులు వినోద కాలక్షేపానికి ప్రత్యేకసదుపాయాన్ని ఏర్పాటు చేసుకోడానికి కృషిచేయాలని ఆయన అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయం చేయగలదని ఆయన అన్నారు.

ఈ సంఘంలో ప్రభుత్వ పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులను కూడా చేర్చుకోవాలని డాక్టర్ రెడ్డి సలహా ఇచ్చారు.

ప్రారంభంలో మంత్రి స్వాగతం చెబుతూ కేంద్ర ఉద్యోగుల సంఘాధ్యక్షుడు, సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్ (శ్రీ ఎం. ఎల్. రావత్ ఇంట వగరాలలో వివిధ కేంద్ర శాఖలలో పని చేసే ఉద్యోగులు సుమారు 30 వేల వరకు ఉన్నారని అన్నారు. దీనిలో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలలో పనిచేసేవారు రారని ఆయన అన్నారు. వీరిలో మూడోవంతు తరగుగా ఐటీ అధికారని, అలాంటప్పుడు వారి పిల్లలు ప్రాంతీయ భాషలను నేర్చుకోవలసివస్తే చాలా ఇబ్బంది జరుగగలదని ఆయన అన్నారు.

'రక్తకన్నీరు' నాటకం నిషేధం ఉత్తర్వులపై హైకోర్టులో అప్పీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— "రక్తకన్నీరు" నాటకం ప్రదర్శనలను నిషేధిస్తూ అనంతపురం జిల్లా కలెక్టరు జారీ చేసిన ఉత్తర్వులపై రవి ఆర్ట్ థియేటర్స్‌వారి అప్పీలు దరఖాస్తును నేడు హైకోర్టు డివిజన్ బెంచి అనుమతించింది. ఈ డివిజన్ బెంచిలో జస్టిస్ మహమ్మదీన్ అహ్మద్, జస్టిస్ నిరంజన్ భట్టాచార్య ఉన్నారు.

అప్పీలు ఈ నిర్ణయం ఉల్లంఘించినట్టు, రాజ్యాంగ విరుద్ధమని, తమ ప్రాథమిక హక్కులకు భంగకరమని దరఖాస్తు దారులు తమ అప్పీలు దరఖాస్తులో పేర్కొన్నారు.

ఈ అప్పీలు పరిష్కారమయ్యేవరకు ఈనాటక ప్రదర్శనలను నిలుపుదలచేయకుండా కలెక్టరుకు, ప్రభుత్వానికి ఉత్తర్వు చేయాలని కూడా దరఖాస్తు దారులు కోర్టును అభ్యర్థించారు.

కాలికట్ సమీపంలోని చవనూర్ వద్ద ఒక లారీ సోమవారంనాడు ఒక ట్రాలీ గ్రద్దుకున్న పరిణామంగా ఒక వ్యక్తి మరణించినట్టు వార్త.

---

580 వేల ఎకరాలకు నాగార్జునసాగర్ నీరు

వచ్చే జులై లో ప్రధాని ఇందిరా గాంధీచే ప్రారంభోత్సవం: ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు వచ్చే జులైలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేయగలరని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ చెప్పారు.

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ 580 వేల ఎకరాలను సాగుచేయ గల ఈ నీటిని విడుదల చేయవలసిందిగా తాము శ్రీమతి గాంధిని అభ్యర్థించామని, అందుకు ఆమె సమ్మతించారని తెలియజేశారు.

నాగార్జున సాగర్ వద్ద నెహ్రూ, శాస్త్రి విగ్రహాలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1955 డిసెంబరు 10వ తేదీన శంకుస్థాపనచేసిన జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాన్ని నాగార్జునసాగర్ కుడిఒడ్డున నెలకొల్పాలని సంకల్పించినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహాన్ని నాగార్జునసాగర్‌కాల్వ ఎడమ వైపు నెలకొల్పడం జరుగుతుందని ఆయన అన్నారు. శ్రీ శాస్త్రి గత డిసెంబరులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శించి, అక్కడ జరుగుతున్న పనికి ముగ్ధులైనారు.

1966 ఏప్రిల్ 13 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
చైత్ర బహుళ అష్టమి
అష్టమి : మ॥ 11.57 ఉత్తరాషాఢ : రా॥ 8.58
వర్జ్యం : రా॥ 1.27 నుంచి 3.15 వరకు

● ● ●

1966 ఏప్రిల్ 14 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
చైత్ర బహుళ నవమి
నవమి : మ॥ 2.12 శ్రవణం : రా॥ 11.50
వర్జ్యం : తె॥ 4.20 నుంచి—

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మైకెల్ స్కాట్

నాగ విద్రోహులపట్ల భారత ప్రభుత్వం ప్రదర్శిస్తున్న సహనాన్ని నిజంగా మెచ్చుకోవలసిందే.

వారిని అణచివేయడానికి గైకొంటున్న చర్యలను విరమించి ఏడాదిన్నర దాటింది. నాగభూమిలో కాల్పుల విరమణ ఒప్పందం ఎప్పటికప్పుడు పొడిగించబడుతున్నది. ఈ ఒప్పందం అమలులో వున్నప్పటికీ, దాన్ని భారతసేనలు పాటిస్తున్నట్టుగా, విద్రోహులు పాటించడం లేదు. వీలైనప్పుడల్లా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే వున్నారు. గ్రామాలను దోచుకొనడం, "ఫెడరల్ ప్రభుత్వం" పేరుతో పన్నులు వసూలుచేయడం, ఇంకా ఇతర దౌర్జన్య చర్యలు జరపడం వారు మానలేదు. కడచిన ఆరునెలలలోనే విద్రోహులు నాగభూమిలోనేమి, అస్సాం, మణిపూర్‌లలోనేమి 96 దౌర్జన్య చర్యలు జరిపారని మొన్న లోకసభలో మంత్రి శ్రీ దినేష్‌సింగ్ వెల్లడించారు. దీన్నిబట్టే నాగవిద్రోహుల "శాంతి ప్రియత్వాన్ని" గ్రహించవచ్చు.

అయినా, కేంద్రప్రభుత్వం వారి ప్రతినిధులతో సంభాషణలు జరుపుతూనే వున్నది. నాగ సమస్యకు శాంతియుత పరిష్కారం లభించగలదనే విశ్వసిస్తున్నది. ఇప్పుడు విద్రోహుల 'ఫెడరల్ ప్రభుత్వపు ప్రధాని", తదితరులు ఢిల్లీలో రెండవసారిగా ప్రధాని ఇందిరా గాంధితోను, ఇతర కేంద్ర ప్రభుత్వాధికారులతోను చర్చలు జరుపుతున్నారు. ఈ సంపాదకీయం వ్రాస్తున్న సమయానికి ఈ చర్చల ఫలితాలింకా వెలువడలేదు.

ఇండియన్ యూనియన్‌నుంచి విడిపోయి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనగోరుతున్న నాగవిద్రోహుల వైఖరిలో నిన్న మొన్నటి వరకు ఎట్టి మార్పు రాలేదు. ఏ సమాధానం కుదిరినా, నాగప్రాంతం యూనియన్ అంతర్భాగంగా వుండే ప్రాతిపదికపై జరగవలసిందేనని కేంద్రప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ పరస్పర విరుద్ధ వైఖరులకు మధ్యమార్గంగా ఏ ప్రాతిపదికపై ఇప్పుడు చర్చలు జరుగుతున్నవో దురూహ్యం. చర్చలు ఫలప్రదం కావడమే జరిగితే అది ఆశ్చర్యకర పరిణామమే కాగలదు.

విద్రోహుల సంగతి అటుంచి, నాగ శాంతిసంఘం సభ్యుడైన మైకెల్ స్కాట్ పట్ల ప్రభుత్వం చూపుతున్న సహనం మరింత ఆశ్చర్యం గొలుపుతున్నది. మొదటి నుంచి అతడు విద్రోహులపట్ల, వారి నాయకుడైన ఫిజోపట్ల సానుభూతిని దాచుకొనకుండా వెల్లడిస్తూనే వున్నాడు. ఎప్పుడైనా అతడు తాటస్థ్యాన్ని ప్రకటించినా అది నామమాత్రమైనదే; శాంతిసంఘం ద్వారా తన మధ్యవర్తిత్వాన్ని కొనసాగించుకొనడమే అతని ఎత్తుగడ.

విద్రోహుల ప్రతినిధులు గిందటిసారి ప్రధాని ఇందిరా గాంధితో చర్చలు జరిపి వెళ్ళిన అనంతరం కూడా అతడు ఇండియా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం మానలేదు. నాగ శాంతిసంఘంలో మరికొందరు విదేశీసభ్యులను చేర్చుకుని దాన్ని విస్తృతం చేయాలని, విదేశాల మధ్యవర్తిత్వ సహాయంతో నాగ సమస్యను పరిష్కరించాలని అతడు ప్రకటించాడు; ఐక్యరాజ్యసమితికి లేఖవ్రాశాడు; విద్రోహులను బర్మా ద్వారా తూర్పుపాకిస్తాన్ వెళ్ళనివ్వనందుకు నిరసనగా బర్మా ప్రభుత్వానికి కూడా లేఖ వ్రాశాడట.

ఇవన్నీ నిస్సందేహంగా భారత వ్యతిరేక చర్యలు. నాగసమస్య ఇండియా ఆంతరంగిక సమస్య. విద్రోహులతో వివాదాన్ని శాంతియుతంగానో, సైనికంగానో తేల్చుకోవలసింది భారత ప్రభుత్వం. దాన్ని అంతర్జాతీయ సమస్యగాచేసి విదేశాలజోక్యాన్ని మైకెల్ స్కాట్ ఆహ్వానిస్తున్నాడు. దీన్ని ఏ విధంగాను సహించడానికి వీలు లేదు.

అయినా, భారతప్రభుత్వం స్కాట్‌ను ఇంకా శాంతిసంఘం సభ్యుడుగా కొనసాగనిస్తున్నది. అతని ప్రవర్తన సమంజసంగా లేదని నిరసనమాత్రమే తెలిపింది; కాని ఢిల్లీ చర్చలలో ఇంకా పాల్గొననిస్తున్నది. అతనిపట్ల ప్రభుత్వం ఇంతకాలంగా సహించిన సహనాన్ని విద్రోహులు బలహీనతగా అపార్థం చేసుకుని వుంటే వారి తప్పులేదు. అందువేతనే మొన్న లోకసభలో జరిగిన చర్చలో దాదాపు అన్నివర్గాల సభ్యులు మైకెల్ స్కాట్‌ను దేశంనుంచి వెడల నడపాలనికూడా కోరడం జరిగింది. నాగ విద్రోహులు ప్రస్తుత చర్చల ఫలితంగానైనా ఒకదారికి రాకపోతే, వారి సానుభూతిపరుడైన స్కాట్‌ను ఎంత త్వరగా వదుల్చుకుంటే అంత మంచిది.

"చంద్రగోళ యాత్రలో రష్యాదే ప్రథమ స్థానం"

శ్రీ లియొనోవ్ అభిభాషణ

పారిస్, ఏప్రిల్ 12.—చంద్రయాత్ర జరుపుతున్నప్పుడు తన అంతరిక్ష నౌకతో బంధించుకొనవలసిన అవసరం లేకుండా రోదసిలో స్వేచ్ఛా విహారం చేసే శక్తిని రష్యన్‌లు త్వరలోనే సముపార్జించుకొన నున్నారని కర్నల్ అలెక్సీలియొనోవ్ నిన్న ఇక్కడ చెప్పారు.

రోదసిలో ఓంప్రథమంగా అడుగుపెట్టిన మొదటి మానవుడు కర్నల్ లియొనోవ్. ఆయన ఫ్రాన్స్‌లో వారం రోజులపాటు పర్యటన జరపడానికి మాస్కో నుంచి ఇక్కడికి వచ్చారు.

శ్రీ లియొనోవ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, సోవియెట్ శాస్త్రజ్ఞులు క్రోనష్టాడ్ పద్ధతిని రూపొందిస్తున్నారని, అది పటిష్ఠమైనదని రుజువైనప్పుడు రోదసి యాత్రికుడు తన అంతరిక్షయానంలో నౌకతో తనను కట్టుకొనవలసిన అవసరంలేకుండా రోదసిలో స్వేచ్ఛగా సంచరించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.

రష్యన్‌లు 1968 లోగా చంద్రమండలంలో ప్రవేశించనున్నారా అని ప్రశ్నించగా శ్రీ లియొనోవ్ ఇలా అన్నారు: "నేను ఎప్పుడుగమ్యాన్ని చేరుతుంటామో నేను ఇదమిత్థంగా చెప్పజాలను. కాని ఒక్కటి మాత్రం తథ్యం. చంద్రమండల కక్ష్యలోకి, చంద్రమండలానికి మానవుని పంపడంలో సోవియెట్ యూనియన్‌కే ప్రథమ స్థానం లభించగలదు."

కృష్ణా, గోదావరిజలాల వివాదంపై చర్చలు

బొంబాయిలో ఈ నెలలో జరగనున్నట్టు తమకు తెలియదని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12—

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంపై కేంద్ర నీటి పారుదల మంత్రిత్వ శాఖ ఈ నెలలో బొంబాయిలో సంయుక్త చర్చలు ఏర్పాటుచేసిన విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలియదు.

ఈ విషయమై పత్రికలలో వచ్చిన వార్తలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దృష్టికితేగా ఈ చర్చల సంకల్పాన్ని గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి యింకా తెలపబడలేదన్నారు.

అయితే ఈ నెల 27 వ తేదీన కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ హైదరాబాద్ వస్తున్నట్టు ఆయన చెప్పారు.

బొంబాయిలో అంతకుముందు రోజున చర్చలు జరగవలసివున్నది.

67 అక్టోబరు ముందుగా మున్సిపల్ ఎన్నికలు

జరపడం సాధ్యం కాదని మంత్రి శ్రీ నాయుడు వెల్లడి

కాకినాడ, ఏప్రిల్ 12 — 1967 అక్టోబరు నెల ముందుగా మునిసిపల్ ఎన్నికలను జరపడం సాధ్యం కాదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు ఇటీవల ఇక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ప్రస్తుతమున్న చట్టాన్ని సవరించడం జరగని పక్షంలో తీరులో అడ్ హాక్ కమిటీలను నియమించడం కూడా సాధ్యం కాకపోవచ్చు అయిన చెప్పారు

కోయనా ప్రాజెక్టు మొదటి యూనిట్

కేంద్రమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్‌చే ప్రారంభోత్సవం

కొయానా, ఏప్రిల్ 12— కోయనా ప్రాజెక్టుకు చెందిన మొదటి యూనిట్‌ను కేంద్ర నీటి పారుదల శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ మొన్నప్రారంభోత్సవం చేశారు.

బొంబాయి, పూనా పారిశ్రామిక ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చడానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశించడం జరిగిందని ఆయన అన్నారు. సతారా, షోలాపూర్, కొల్హాపూర్ జిల్లాల ప్రాంతాలకు కూడా ఈ ప్రాజెక్టునుంచి విద్యుచ్ఛక్తి సౌకర్యం సమకూరుతుంది.

దేశంలో నిర్మాణంలోగల పెద్ద ప్రాజెక్టులలో ఇది ఒకటని భూగర్భ పవర్‌హౌస్ దీనిలో అపూర్వమైన అంశమని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు మూడుదశలు పూర్తిఅయితే మహారాష్ట్ర విద్యుత్ సరఫరాకు వెన్నుముకగా ఉంటుందన్నారు

ప్రముఖ అరబ్ పత్రికా సంపాదకుని దృష్టిలో

నవభారతం ఎదుర్కొంటున్న సమస్యలు

అరబ్ రివర్లిక్‌లో "అల్ అహ్రామ్" ప్రముఖ పత్రిక. ఇది ప్రతిరోజు మూడులక్షల కాపీలు అమ్ముడు పోతున్నది. ఈ పత్రిక సాధారణంగా ప్రెసిడెంట్ నాసర్ అభిప్రాయాలను ప్రతిబింబిస్తుందని అంటారు. ఈ పత్రికా సంపాదకుడు శ్రీ హైకాల్ ఇటీవల ఇండియాలో పర్యటించాడు. ఇండియాకు సంబంధించిన వివిధసమస్యలపై ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశాడు.

తాను ఇండియా సందర్శించి నప్పుడల్లా ఏదో అదృశ్యహస్తం తన వెనుకనుంచి మెడపైనవరిపట్టు వుంటుందని, అయితే అది మిత్రహస్తమేనని తనకు ఆ హస్తం ఎన్నడు ఒత్తిడి కలిగించలేదని శ్రీ హైకాల్ అన్నారు.

దేశంలోని వివిధజాతులు, మతాలు, భాషలు, ప్రాచీన సంస్కృతి, తత్వశాస్త్రం, ఆధునిక చరిత్ర - ఇవన్నీ కలిసి ఇండియాకు ప్రపంచం దృష్టిలోఆకర్షణనుకల్పించినవని ఆయనఅంటాడు.

కాంగ్రెసు పార్టీ లక్ష్యం సాంఘిక న్యాయమైనప్పటికీ, పార్టీలోని వివిధవర్గాల మధ్య సంఘర్షణ జరగకుండా నిరోధించడానికి అది ఒక జాతీయ సంఘటనగా వ్యవహరిస్తున్నదని. ఇందువల్ల కాంగ్రెసు తనను తాను సమర్థించుకొనవలసిన పరిస్థితిలో పడుతున్నదని, అంతేకాక, కలవారివల్ల అది చూచీ చూడని విధానాన్ని అవలంబిస్తున్నందువల్ల అది ప్రజలలో కొంత పలుకుబడిని కోల్పోవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ కాంగ్రెసుకు ఎంతో ఉపకరించిందని, దేశానికి ఏర్పడిన ప్రమాదంవల్ల ప్రజలు ఇతరవిషయాలను విస్మరించి కాంగ్రెసును బలపరచడానికి సిద్ధమైనారని ఆయన అన్నారు.

నెహ్రూ మరణించినప్పుడు కాంగ్రెసు పార్టీలో చీలికలు బయలుదేరాయని ఆయన పేర్కొని, కామరాజ్, ఇందిరా గాంధీల నాయకత్వ వైశిష్ట్యానికి తోహద్దు అర్పించాడు.

ప్రభుత్వంపైన కాంగ్రెసుపార్టీ పట్టుకొంత సడలిందని శ్రీ హైకాల్ అభిప్రాయం. దేశ పరిపాలనా బాధ్యతలను స్వీకరించడానికి యువకులు సిద్ధంగావున్న లక్షణాలు జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ఆయనకు గోచరించినవట.

శ్రీ శాస్త్రి ఆకస్మిక మృతివల్ల తాష్కెంట్ ఒప్పందానికి భారత ప్రజా హృదయాలలో

ఒక ప్రత్యేక విలేకరి

ప్రత్యేక స్థానం లభించిందని, ఆ ఒప్పందాన్ని విమర్శించడమంటే శ్రీ శాస్త్రి పవిత్ర స్మృతికి ద్రోహం చేయడం కాగలదన్న అభిప్రాయం చాలామంది భారతీయులకు కలదని ఆయన పేర్కొన్నారు.

ఇండియాలో నేడు ప్రధాన సమస్య దారిద్ర్యమని, కొద్దిమంది చేతిలో సంపద కేంద్రీకరించబడి వున్న పరిస్థితి ఇంకా పూర్తిగా మారలేదని ఆయన అన్నారు. కొందరు గుత్తాధిపతుల ప్రాబల్యం దేశంలో ఇంకా వున్నదని, శ్రీహైకాల్ పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో అమెరికన్‌ల ప్రాబల్యం వున్నదని ఆయన అంటూ, ఇందుకు ఉదాహరణంగా ఎరువుల ఫ్యాక్టరీ సమస్యను పేర్కొని, ఈ విషయంలో ఇండియాపై అమెరికా ఒత్తిడి తెస్తున్నదని అన్నారు.

దేశంలోని ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నంచేసి, ప్రజలలోని ధృతిని భగ్నంచేయడానికి చైనా యత్నిస్తున్నదన్న భావం ప్రజలలో కలదని ఆయన పేర్కొన్నారు. చైనా దురాక్రమణ సమయంలో ప్రజలందరు తమ విభేదాలను విస్మరించి ఒక్కత్రాటిపై నడచుకున్నారని ఆయన అన్నారు. చైనా అవలంబిస్తున్న దృక్పథంవల్ల ఇండియాలోకి అమెరికన్‌లు ఎక్కువగా రాగలుగుతున్నారని ఆయన చెప్పాడు. తాష్కెంట్ ఒప్పందంతో మొత్తం దేశంలో రష్యావల్ల స్నేహభావం పెరిగిందని ఆయన వివరించాడు.

ఇన్ని సమస్యలు వున్నప్పటికీ, ఇండియా తనను ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంతోను, ఆత్మవిశ్వాసంతోను పరిష్కరించగలదన్న నమ్మకం తనకు కలదని ఆయన స్పష్టంచేశారు.

(ఐ. పి ఎస్.)

మెకాంగ్ కమిటీ సభ్యులచే శ్రీశైలం ప్రాజెక్టు సందర్శన

ఆంధ్ర ఇంజనీర్ల ప్రతిభకు ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12—నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను మెకాంగ్ కమిటీ సభ్యులు ఇటీవల సందర్శించి, ఆ భారీ ప్రాజెక్టుల నిర్మాణం పట్ల సంతృప్తిని ప్రకటించారు.

వియత్నాం, లావోస్, కంబోడియా, థాయ్‌లాండ్ దేశాల ప్రతినిధులు ఈకమిటీలో వున్నారు. ఇండియాలోని వివిధ ప్రాజెక్టులను పరిశీలించేమిత్రం కమిటీసభ్యులు ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్నారు.

'ప్రాజెక్టు అధికారి శ్రీ జి. ఏ. నరసింహారావు, కమిటీ సభ్యులకు ప్రాజెక్టులోని వివిధ విభాగాలను చూపించారు. నాగార్జునసాగర్‌లో ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కమిటీ సభ్యులకు ప్రాజెక్టు వివిధదశల నిర్మాణం గురించి వివరించారు.

రాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఆంధ్ర ఇంజనీర్ల ప్రతిభకు కమిటీ సభ్యులు ముగ్ధులయి ఆంధ్ర ఇంజనీర్లు వారి దేశాలలో పనిచేయడానికి అంగీకరిస్తే చాలా ధనంఇస్తాము అన్నారట. కాని ఇంజనీర్లు ఎవరు అందుకు అంగీకరించలేదని తెలుస్తున్నది.

మహాత్మలు-గిరిజనులు

అజ్ఞాతవాసాలకు అలవాటుపడిన

శ్రీ కాకోర్కర్ 'శాస్త్రి'

ఒకప్పుడు బొంబాయి హోటలునుంచి గత నవంబర్‌లో ఆకస్మికంగా అంతర్ధానమై, అటు గోవా ప్రజలకు, బొంబాయి, మైసూర్ ప్రజలకు, ఇటు ఇండియా ప్రభుత్వాన్ని అందోళనపరచడమేకాక, అనేక వదంతులకు, అరోపణలకు, అనుమానాలకు అవకాశం కల్పించి మొన్న అకస్మాత్తుగా హృషీకేశ్‌లో ప్రత్యక్షమైన గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ కాకోర్కర్‌కు అదృశ్యం కావడం, అజ్ఞాతవాసంలో వుండడం కొత్తకాదు.

సాలజార్ నియంతృత్వాన్ని గోవన్ ప్రజలు ప్రతిఘటిస్తున్నప్పుడుకూడా ఆయన ఇండియానుంచి హఠాత్తుగా అదృశ్యుడైనాడు. తరువాత కొంత కాలానికి ఆయన కరిబియన్ సముద్ర ప్రాంతంలో కనిపించాడు. అయితే, ఇప్పటివలె కాక అప్పుడు ఆయన ఎక్కడ వున్నదీ ఎప్పటికప్పుడు ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయానికి తెలియజేస్తుండేవాడు.

అయితే, ఈసారి ఆయన అంతర్ధానం అనేక అవర్థాలకు అవకాశమిచ్చింది. గోవా తమ రాష్ట్రంలో చేరాలంటే, తమరాష్ట్రంలో చేరాలని అటు మైసూర్, ఇటు మహారాష్ట్ర వివాదపడుతుండగా, ఆ రెండింటిలోను చేరకుండా గోవా ప్రత్యేక రాష్ట్రంగా వుండాలని అభిప్రాయపడుతున్న కాకోర్కర్ అదృశ్యం కావడం అటు మహారాష్ట్రకు, ఇటు మైసూర్‌కు కూడా పరస్పరానుమానాలకు అవకాశమిచ్చింది.

పోలీసు రిపోర్టులు వెళ్ళాయి. అపరాధపరిశోధకులు కాకోర్కర్‌కోసం కారడవులు కూడా వెతికారు. పార్లమెంటులో ప్రశ్నలకు హోంమంత్రి పదేపదేప్రత్యుత్తరాలివ్వవలసి వచ్చింది.

కాని, కాకోర్కర్ హృషీకేశంలో వున్నారని ఎవరికీ తెలుసు!

గోవా స్వాతంత్ర్య పోరాటం ముమ్మరంగా సాగుతున్నప్పుడు, కాకోర్కర్ దానికి దూరంగా వున్నారు. బుకతగీచుల పిడికిలి నుంచి గోవా విముక్తమైనప్పుడు, పట్టు విరుపులు, సమయాసమయాలు ఎరిగిన కాకోర్కర్ "తగుదునమ్మా"అంటూ తిరిగి రంగంపై ప్రత్యక్షమైనాడు. తియ్యగా, అధ్యాత్మిక చింతన ధోరణిలో మాట్లాడే కాకోర్కర్ గోవా కాంగ్రెస్‌లోని హిందువులకు, క్రైస్తవులకుకూడా ఆమోదయోగ్యుడుగా కనిపించే సరికి అక్కడి కాంగ్రెసుకు ఆయనే అధినేత అయినాడు.

1963లో గోవాలో జరిగిన జనరల్ ఎన్నికలలో ఆయన నాయకత్వాన గోవా కాంగ్రెసు తీవ్రమైన పరాజయాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. దానికి అసెంబ్లీలో ఒక్క స్థానమే లభించింది. అయినా, తనకు అవకాశమిస్తే, గోవా ప్రత్యేక రాష్ట్రంగా వుండాలని వాదించే వారిని సమీకరించ గలనని ఆయన చెణుకూ వచ్చాడు. అయితే, ఈ విధానంవల్ల కాంగ్రెసుకుగాని, ఆయనకుగాని ఎలాంటి ప్రయోజనం జరుగలేదు.

జెనరల్‌లోని ప్రభుత్వ సంస్కృతి కళాశాలలో "శాస్త్రి" పట్టాను పొందిన శ్రీ కాకోర్కర్ 1930 ప్రాంతంలో కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరాడు.

హృషీకేశ్‌లోని ఆశ్రమంలో వున్నప్పుడు ఆయన తమిళ సన్యాసి స్వామి సుందరానంద్‌కు శిష్యుడైనాడు. అయితే, తాను సన్యాసం పుచ్చుకొనలేదని, ఇంకా రాజకీయాలలో పాల్గొనాలని వున్నదని కాకోర్కర్ మొన్న అన్నారు.

తన తల బోడిఅయినా, దానిలోని తలపులు బోడిని కాలేదని ఆయన తాత్పర్యం కాబోలు!

—టి

విజయపిక్చర్స్ మేనేజర్ శ్రీ సుబ్బయ్య మృతి

విజయవాడ, ఏప్రిల్ 12.—విజయపిక్చర్స్ మేనేజర్ శ్రీ ఆర్. వెంకటసుబ్బయ్య నేటి ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడ మృతి చెందాడు. ఈయన గత సంవత్సరంగా నాలుకపై క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వయస్సు 48 సంవత్సరాలు.

శ్రీ సుబ్బయ్య 1945 లో వస్త్రలమైన నెల్లూరు నుంచి విజయవాడ వచ్చి, ఫేమస్ పిలిం సర్క్యూట్‌లో కొంతకాలం పనిచేసి 1950 నుంచి విజయ పిక్చర్స్‌లో పనిచేస్తున్నారు.

ఆయనకు పిల్లలు లేరు. భార్య వున్నది.

ఈవ్‌లిన్ వా కాలధర్మం

ప్రసిద్ధ ఆంగ్ల నవలాకర్త

ప్రసిద్ధాంగ్ల రచయిత ఈవ్‌లిన్ వా మొన్న పదవ తేదీన తన 62వ ఏట ఇంగ్లండులో కాలధర్మం చెందారు. ఇది సాహిత్యాభిమానులకు విచారకర వార్త.

ఈవ్‌లిన్ వా సాహిత్య రంగంలో ప్రవేశిస్తూనే ఒక తుపానులా ప్రవేశించి దుమ్ము, దూళి ఉత్పన్నంచేయడం మొదలుపెట్టాడు. 1928లో ఆయన మొదటి నవల "డిక్లయిన్ అండ్ ఫాల్" వెలువడింది. ఇంగ్లీషు భాషపై సంపూర్ణ ప్రభుత్వం, నిర్దాక్షిణ్యంగా దీర్చి చెండాడివేసే వ్యంగ్యం, హాస్యం ఆయన ప్రత్యేక లక్షణాలు.

"వైల్ బోడీస్" (1930), "ఎ హాండ్ ఫుల్ ఆఫ్ డస్ట్" (1934) నవలలలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఆఫ్రికన్ వాతావరణంతో వ్రాసిన "బ్లాక్ మిస్చీఫ్" (1932) "స్కూప్" (1938) నవలలలో ఈ లక్షణాలు మరీ ఉధృతంగా కానవస్తాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో ఇంగ్లీషువారి యుద్ధ కృషి గురించి వ్రాసిన "పుట్ బౌట్ మోర్ ఫ్లాగ్స్" (1942) ఆయన నవలలలో ప్రసిద్ధమైనది.

ఆయన రచనలన్నిటిలోకి వివాదాస్పదమైనది "ది లవ్డ్ వన్" (1948). దీనిలో హాలీవుడ్ సమాజాన్ని చాలా క్రూరంగా హేళన చేశాడు. అస్త్రిహృదయం తప్ప మిగతా మానవ లక్షణాలన్నీ వున్న అక్కడి వ్యక్తుల ఆచార వ్యవహారాలను, ముఖ్యంగా వారు మృతదేహాలకు మహాడంబరంగా, మహోత్సాహంతో చేసే అంత్యక్రియలను ఆయన దారుణ వ్యంగ్యంతో చిత్రించారు. ఈ నవల కొన్నినెలల క్రిందటనే హాలీవుడ్ చలనచిత్రంగా వెలువడి, అసలు నవల కలిగించినంత సంచలనం కలిగించింది.

రెండవ ప్రపంచయుద్ధంపై ఆయన పెక్కు నవలలు వ్రాశాడు. నవలేకాక తాను విస్తృతంగా, పలుసార్లు జరిపిన ప్రపంచదేశాల పర్యటన ఆధారంగా కొన్నిగ్రంథాలు, రోజువారీ జీవిత చరిత్ర మొదలయినవి రచించాడు.

ఇండో - అమెరికన్ ఫౌండేషన్

విదేశీయుల ఆధిపత్యంక్రింద వుండరాదని శ్రీ కృష్ణమీనన్ సూచన

బొంబాయి, ఏప్రిల్ 12— ఇండియాలో విద్యారంగం పురోగతికి తోడ్పడే విముక్తం నెలకొల్పదలచిన ఇండో-అమెరికన్ ఫౌండేషన్‌కు తాను వ్యతిరేకిని కావని, కాని ఆ సంస్థపై విదేశీయుల కంట్రోలును వ్యతిరేకిస్తున్నానని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో చెప్పారు.

ఇండో - అమెరికన్ ఫౌండేషన్‌కోసం ఏ. ఎల్-480 నిధులను వినియోగించడానికి అభ్యంతరం చెప్పబోమని ఆయన అన్నారు.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్‌కు ఏ.ఎల్-480 నిధులను వినియోగించగలమని గత మార్చి 29వ తేదీన అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారు.

ఈ సంస్థకు ఏ. ఎల్. 480 నిధులనుంచి కేటాయించే సొమ్ము ను యూనివర్సిటీ గ్రాంట్స్ "మిషన్‌కు అప్పగించడం సమంజసమని శ్రీ కృష్ణమీనన్ సూచించాడు

విశాఖపట్నంలో భారీ ఉక్కు ఫ్యాక్టరీ తథ్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12—

మూడు చిన్నసైజు ఉక్కు కర్మాగారాల స్థాపనకు అనుకూలంగా పొరుగు రాష్ట్రాలవారు ప్రతిపాదనలు చేస్తున్నా విశాఖపట్నంలో భారీఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కాగలదన్న విశ్వాసాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెలిబుచ్చుతున్నారు.

చిన్న సైజు ఉక్కు కర్మాగారాల స్థాపన ప్రతిపాదనను కొన్ని మదరాసు పత్రికలు సమర్థించడాన్ని ఒక విలేకరి శ్రీ బ్రహ్మానందరెడ్డి దృష్టికి తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై ఎప్పుడు ప్రకటన చేయగలదని ప్రశ్నించగా ముఖ్యమంత్రి సమాధానమిస్తూ "వస్తుంది వేచిచూడండి" అన్నారు

నేపాలీ ప్రాజెక్టులకు ఇండియా సహాయం

తృతీయ ప్రణాళికలో చేపట్టిన పథకాలు దాదాపు అన్నీ పూర్తయినట్టు వెల్లడి

ఖట్మాండూ, ఏప్రిల్ 12—

నేపాల్ తృతీయ ప్రణాళికలో ఇండియా సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులలో చాలావరకు పూర్తిఅయినవి, మిగిలినవి రానున్న కొద్ది మాసాలలో పూర్తికానున్నవి.

వీటిలో ఇక్కడకు 45 మైళ్ళ దూరంలో త్రిశూలి వద్ద నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టు, ఖట్మాండూ మంచినీటి సరఫరా పథకం ప్రధానమైనవి. త్రిశూలి ప్రాజెక్టుకు పది కోట్ల రూపాయల వ్యయం, ఖట్మాండూ మంచినీటి సరఫరా పథకానికి 80 లక్షల రూపాయల వ్యయం అవుతుంది.

భారతీయ సహకార సంస్థ డైరెక్టరు శ్రీ రామున్ని నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, త్రిశూలి ప్రాజెక్టువద్ద మొదటి మూడు వేల కిలోవాట్ల జనరేటర్లలోకి కొద్ది రోజులలో నీరు ప్రవహించగలదని, అది ఈ నెలాఖరుకు పని ప్రారంభించగలదని చెప్పారు.

త్రిశూలివద్ద మరి నాలు జనరేటర్లను నెదికొల్పడం జరుగుతుందని, అది వచ్చే ఏడాం అఖరునాటికి పూర్తి అయ్యేసరికి మొత్తంలో 21 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు.

రెండు విమానాశ్రయాలను నిర్మించడం పూర్తి అయింది. వీటిలో ఒకటి పనిచేయడం ప్రారంభమైనది.

ఇంతేగాకుండా పెక్కు ప్రాజెక్టులు, ఇరిగేషన్ పథకాలు పూర్తి అయినట్టు శ్రీ రామున్ని చెప్పారు.

"గత ఆర్థిక సంవత్సరంలో నేపాల్‌లో వివిధ ప్రాజెక్టులపై ఇండియా 8.5 కోట్ల రూపాయలు ఖర్చుచేసినదని శ్రీ రామున్ని చెప్పారు. దీనితోగత పదహేను సంవత్సరాలలోను నేపాల్‌లో ఇండియా, ఖర్చు 32కోట్లకు పెరిగినదని ఆయన తెలియజేశారు.

చతుర్థ ప్రణాళిక మొదటి రెండేళ్ళలో సంవత్సరాలలో మరి 16 కోట్ల రూపాయలను ఖర్చుచేయగలదని ఆయన అన్నారు.

ఇండియా, నేపాల్‌ల పరస్పర సహకారం

ఉభయదేశాల లక్ష్యంపై ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— తమ ఉభయ దేశాల ప్రజలకు సంపన్నతను సాధించే కృషిలో పరస్పరం సహకరించుకోవాలని ఇండియా నేపాల్‌లు స్థిరనిశ్చయంతో వున్నవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న నేపాల్ ప్రధాని సూర్యబహదూర్ థాపా గౌరవార్థం చేసిన విందు సందర్భంలో పేర్కొన్నారు.

ముఖ్య మంత్రులకు ప్రధాని విందు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 — ఆహార సమస్యపై చర్చల సందర్భంలో ఇక్కడకు వచ్చిన ముఖ్య మంత్రులకు ప్రధాని ఇందిరాగాంధి మొన్న విందుచేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, హోం మంత్రి శ్రీ నందా కూడా ఈ విందుకు హాజరైనారు.

ఈ విందు సందర్భంలో దేశంలోని రాజకీయ పరిస్థితి; రాష్ట్రాల సమస్యలపై ఇష్టాగోష్ఠి చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది

ప్రధాని ఇందిరతో శ్రీ థాపా చర్చలు

రాజకీయ, ఆర్థిక సమస్యలపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదూర్‌థాపా, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో నిన్న ఆర్థిక, రాజకీయ సమస్యలపై గంటసేపు సంభాషించారు. ఈ సమావేశం స్నేహ, సుహృద్భావ వాతావరణంలో జరిగినట్టు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ సంభాషణలు నేడు కూడా కొనసాగుతవి.

శ్రీమతి ఇందిరా గాంధి తన విదేశ పర్యటనపై తన అభిప్రాయాలను, తాష్కెంట్ ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత

సైగాన్‌తో చర్చలకు విద్యార్థుల తిరస్కృతి

హ్యూనగరంలో ప్రభుత్వవ్యతిరేకోద్యమాన్ని ఉధృతంచేయడమే తమలక్ష్యమనివివరణ

సైగాన్, ఏప్రిల్ 12—

దక్షిణ వియత్నాంలో హ్యూ పట్టణ విద్యార్థులు సంభాషణలకు రావలసిందిగా ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని తిరస్కరించి వీధులలో పెద్దయెత్తున ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలను జరపడానికి సమాయత్తమౌతున్నారు.

దక్షిణ వియత్నాంలో తిరిగి పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రచారాన్ని సైగాన్‌లో బౌద్ధులు ఉధృతం చేశారు. అయితే గత శుక్రవారంనుంచి వీధులలో దౌర్జన్యపూరితమైన ప్రదర్శనలు జరగలేదు.

డానాంగ్ సైనిక కేంద్రంలో మాత్రం అంతర్యుద్ధ ప్రమాదం నిన్న వన్నగిల్లింది. స్థానిక సైనికులు రోడ్లపై అడ్డంకులను తొలగించారు.

హ్యూ విద్యార్థి నాయకులు నిన్న ప్రభుత్వ వ్యతిరేక వర్గాలతోకలసి తమ ఉద్యమాన్ని ఉధృతం చేయగలమని ప్రకటించారు.

నేడు జరుగనున్న జాతీయ రాజకీయ మహాసభను తాము బహిష్కరించగలమని వీరు ప్రకటించారు.

బౌద్ధుల ప్రధాన కార్యాలయంవద్ద ఈ క్రింది బ్యానర్లు ప్రదర్శించారు: "వియత్నాం వియత్నాం పౌరులంది" దేశాన్ని పరిపాలిస్తున్న సైనికాధికారులు యుద్ధకాంగానికి వెళ్ళి మా భర్తలతో, కుమారులతోపాటు పోరాడాలి."

పట్టణ ప్రాంతాలలో నిన్న శాంతి నెలకొన్నప్పటికీ, భవిష్యత్తులో ఏదో కొత్త పరిణామం సంభవించగలదన్న భయాందోళనలు ద్యోతకమౌతున్నాయి. గ్రామీణప్రాంతాలలో వియత్‌కాంగ్, అమెరికా, దక్షిణవియత్నాందళాల మధ్య తీవ్ర పోరాటం కొనసాగుతూనే వున్నది.

180 మంది గెరిల్లాలమృతి

దక్షిణ వియత్నాం పరిహద్దులో 180 మంది గెరిల్లాలు మరణించారు. ప్రభుత్వానికి కూడా నష్టాలు సంభవించాయి.

సైగాన్‌కు వాయవ్యంగా పరిస్థితి ఒకమోస్తరుగా వున్నదని చెబుతున్నప్పటికీ ఆ ప్రాంతంలో అమెరికన్ సలహాదార్లు బిరాకికి ఎక్కువ నష్టాలు వాటిల్లినట్టు అమెరికన్ ప్రతినిధి చెప్పారు.

డానాంగ్ సైనిక స్థావరంవద్ద అమెరికా సైనికులు 11 రోజులపాటు జరిపిన సైనిక చర్యలలో 61 మంది గెరిల్లాలు మరణించారని, అనుమానంమీద 53 మందిని పట్టుకొనడం జరిగినదని తెలుస్తున్నది.

సైగాన్‌కు తూర్పుగా 50 మైళ్ళ దూరంలో బి-52 బాంబర్ విమానాలు వియత్‌కాంగ్ స్థావరాలపై బాంబులువేశాయి.

అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ప్రకటన

సింగపూర్, ఏప్రిల్ 12— దక్షిణ వియత్నాంలో పౌర ప్రభుత్వం ఏర్పాటుకు బౌద్ధులు సాగిస్తున్న ఉద్యమం కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్యమమని అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుయెన్ ఖాంగ్‌థాయ్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

దక్షిణవియత్నాంలో ప్రభుత్వ వ్యతిరేక, అమెరికా వ్యతిరేక ప్రదర్శనను సమర్థిస్తూ డాక్టర్ థాయ్ ఇలా అన్నారు: "మేము కమ్యూనిస్టు వ్యతిరేకులము, అమెరికా వ్యతిరేకులము కాము. కాని మా దేశాన్ని ప్రేమిస్తున్నాము."

డాక్టర్ థాయ్ దక్షిణ వియత్నాంలో పౌర ప్రభుత్వం ఏర్పాటుకు వియత్నాం బౌద్ధులు చేస్తున్న పోరాటానికి మద్దతు కోసం పెక్కు దేశాలలో పర్యటిస్తున్నారు.

16 వేల మంది అమెరికన్‌ల మృతి

ఈ ఏడాది మొదటి రెండు మాసాలలో జరిగిన పోరాటంలో వియత్‌కాంగ్ గెరిల్లాలు 32 వేల మంది సైనికులను వధించారని, వీరిలో 16 వేలమంది అమెరికన్‌లని ఉత్తర వియత్నాం ప్రెసిడెంట్ హోచిమిన్ తెలియజేశారు.

అదే కాలంలో దక్షిణ వియత్నాంలో అమెరికా, సైగాన్ ప్రభుత్వాలకు చెందిన అయిదు వందల యుద్ధ విమానాలను కూల్చివేయడం జరిగినదని ఆయన అన్నారు.

హానోయ్‌లో జపాన్ టెలివిజన్ బృందం వారు జరిపిన ఒకఇంటర్వ్యూలో హోచిమిన్ పై విధంగా చెప్పారు.

హానోయ్‌పై అమెరికా బాంబులువేసే సూచన

బిమీహా (నెబ్రాస్కా), ఏప్రిల్ 12— ఉత్తర వియత్నాంలో అమెరికన్ ఎఫ్-105 బాంబర్లను రష్యన్ సూపర్‌సానిక్ మిగ్-21 విమానాలు ఎదుర్కొన్న పక్షంలో ప్రతీకార చర్యగా అమెరికా హానోయ్‌పై బాంబులు వేయవచ్చునని అమెరికన్ వున్నత వర్గాల వారు చెప్పారు.

కావలెను

1966 జూన్ నుంచి ప్రారంభమయే విద్యా సంవత్సరానికి కొత్తగూడెం, సెయింట్ మేరీ హైస్కూల్‌కు తక్కిందివి టీచర్లు అత్యవసరంగా కోరబడుచున్నారు:

1. తెలుగు మీడియంతో హైస్కూల్ తరగతులకు అప్లనల్ మరియూ ఎలిమెంటరీ మేథమెటిక్స్‌ను చేపట్టగల అనుభవంగల మేథమెటిక్స్ గ్రాడ్యుయేట్.
2. ఇంగ్లీషు మీడియంలో సెవెన్త్ క్లాస్‌లో అన్ని సబ్జెక్ట్స్ చేపట్టగల ఇంగ్లీషులో మంచి అనుభవంతల సెకండరీ గ్రేడ్ లేడీ టీచర్.
3. హైస్కూల్, మిడిల్‌స్కూల్ తరగతులకు చురుకైన, సమర్థవంతమైన ఎ. టి. ఐ. (మహిళ).

ప్రభుత్వ స్కేల్‌లను అనుసరించి జీతము మరియూ ఇతర అలవెన్సులు ఇవ్వబడును. ఇతర వివరములకు ఈక్రింది చిరునామాకు దరఖాస్తు చేయండి.

రెవరెండ్ మదర్ సుపీరియర్,
సెయింట్ మేరీ గరల్స్ హైస్కూల్,
భద్రాచలం రోడ్ స్టేషన్,
కొత్తగూడెం, ఏ. పి.

నోటిఫికేషన్

ఈ క్రింది కోర్సులలో క్రాఫ్ట్స్ మెన్ షిప్ సర్టిఫికేట్లు అవార్డులు, కాకినాడ, ఆంధ్ర పాలిటెక్నిక్‌లో 1966 జూన్ 27వ తేదీ నుంచి తీసుకోబడును.

1. ఆటో-వర్క్స్‌షాప్
2. కార్పెంటరీ మరియు కాబినెట్ మేకింగ్
3. ఎలక్ట్రిక్ మరియు గాస్ వెల్డింగ్
4. ఎలక్ట్రిక్ వైరింగ్
5. జనరల్ మెకానిక్స్
6. హ్యాండ్‌లూమ్ వీవింగ్

కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్ ఎటాచ్‌డ్‌గా ఇండస్ట్రియల్ స్కూల్‌లో చదివి ఇరుకుమారీకి ఉత్తీర్ణులవని విద్యార్థులందరూ ఈ సర్టిఫికేట్ కోర్సులకు వచ్చును. గుర్తించబడిన ఇండస్ట్రియల్ స్కూల్‌లో అభ్యర్థులు 8 తరగతి కోర్సును పూర్తిచేయక పోయినట్లు ఈ క్రింది షరతులను సంతృప్తి పర్చవలెను.

(ఎ) 15-5-1966 తేదీనాటికి అభ్యర్థి తాను నిర్దేశిత గ్రేడ్‌లో ఎలక్ట్రికల్ వైరింగ్ ట్రేడ్‌కు సంబంధించి రెండు సంవత్సరాలు ఒక సంస్థలో లేక సంస్థల ఇరువురికీ విషయంలో అదు సంవత్సరములు అనుభవం కలిగియుండి, ప్రిన్సిపాల్ అంగీకారమునకు గలిగిన స్థాయిలో వుండవలెను.

(బి) 15-5-1966 వ తేదీ నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరములు లోపు యుండరాదు వయోపరిమితి సడలింపబడదు.

గమనిక: ఏ విధమైన కనీస సాధారణ విద్యార్హతలు నిర్ణయించబడలేదు.

(2) ఇతర వివరములు, నిర్ణీత దరఖాస్తు ఫారంలో వ్యక్తిగతంగా లేక రిజిస్టర్డ్ పోస్టులో 25 పైసల స్టాంపులతో స్వంత చిరునామా గల 9"×4" కవరును ప్రిన్సిపాల్ ఆఫీస్, ఆంధ్ర పాలిటెక్నిక్, పి. బి. నం 60, కాకినాడ—1 కు పంపవలెను.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారంలను తీసుకొను అవధి తేదీ 16-5-66 తో ముగుస్తుంది.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ.

మిజో విద్రోహుల ఘాతుకచర్యలు

మిజోజిల్లా కాంగ్రెసు ఆందోళన

హెయిలాకండి (అస్సాం) ఏప్రిల్ 12— హెయిలాకండి. మిజో కొండ జిల్లా పరిహద్దులలో నివశించే ప్రజలపైన మిజో విద్రోహులు సాగిస్తున్న లూటీలు, అక్రమ చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని స్థానిక కాంగ్రెసు కమిటీ అన్నది.

మొన్న యిక్కడ జరిగిన స్థానిక కాంగ్రెసు కమిటీ సమావేశంలో మిజో విద్రోహుల నుంచి పరిహద్దు ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణమే రక్షణకల్పించాలని తీర్మానించింది.

అమాయకులైన ప్రజలను మిజోలు వంచడం, చట్ట విరుద్ధమైన మిజో నేషనల్ ఫ్రంట్ తరపున వారి దగ్గర వస్తువులు వసూలు చేయడం మొదలైన చర్యలను మిజో విద్రోహులు ఉధృతం చేశారని ఈ సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

మిజో విద్రోహుల క్రూర చర్యలకు తట్టుకోలేక సుమారు 1500 రియాంగ్ తెగవారు తమ ఇళ్ళను ఖాళీచేశారని ఈ సమావేశంలో తెలియజేశారు.

పంజాబ్ కాంగ్రెసు పార్టీ నిర్మాణ సమస్యలు

అధిష్ఠానవర్గం చర్చించగలదని శ్రీ కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—కొత్త పంజాబ్ రాష్ట్రం సరిహద్దులను గుర్తించడానికి చర్యలు తీసుకొనాలని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత పంజాబ్ పునర్వ్యవస్థీకరణ రీత్యా ఉత్పన్నమయ్యే పార్టీ నిర్మాణ సమస్యలను కాంగ్రెసు అధిష్ఠాన వర్గం పరిశీలించగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

రాష్ట్ర నాయకత్వంలో మార్పులు వుంటాయా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ కామరాజ్ పైవిధంగా సమాధానం చెప్పారు.

పంజాబ్ ముఖ్యమంత్రి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను వేర్వేరుగా కలుసుకుని సంభాషణలు జరిపారు.

బెంగుళూరు వైమానిక పరిశోధనా సంస్థ కార్యకలాపాలు

విస్తృతపరచే సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—వైమానిక పరిశ్రమలు, రక్షణకు తక్షణావసరాలను తీర్చే నిమిత్తం బెంగుళూరులోని జాతీయ వైమానిక పరిశోధనా సంస్థ "ట్రిసానిక్ విండ్‌టనెల్" నిర్మించింది. దీని పొడవు ఒక అడుగు.

పోతే నాలుగు అడుగులు పొడవు, నాలుగడుగులు వెడల్పుగల పెద్ద "విండ్‌టనెల్" నిర్మాణం పనిని ఈ లేబొరేటరీ త్వరితంగా సాగిస్తున్నది.

ఈ పదుపాయం ఏర్పడితే ఈ లేబొరేటరీ తన సమానాలను పరిశోధన కోసం బ్రిటన్ వంటి విదేశాలకు పంపవలసరం వుండదు.

ఇక చతుర్థ ప్రణాళికలో తన పరిశోధన కార్యక్రమాలను విస్తృత పరచాలని ఈ పరిశోధనా సంస్థ సంకల్పించింది.

1966-67 సంవత్సరంలో సుమారు 80 ప్రాజెక్టులపై దర్యాప్తు జరపాలని సంకల్పించారు.

1966 నుంచి 1971 వ సంవత్సరంవరకు ఈ అయిదేళ్ళ కాలంలో తన కార్యకలాపాల నిర్వహణకు మొత్తంమీద 6 82 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అది అంచనా వేసింది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఏప్రిల్ 11 వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం తలపెట్టిన సమగ్రమైన కొలుదారీ బిల్లుకు వచ్చే జూలైలోగా తుది రూపమివ్వగలమని చెప్పారు.



చెకొస్లొవాకియా ఉపవిదేశాంగ మంత్రి డాక్టర్ ఎల్. సిమోనిచ్ (ఎడమ నుంచి రెండవ వ్యక్తి) ఢిల్లీ వచ్చినప్పుడు కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ధర్మవీర (మూడవ వ్యక్తి), చీఫ్ ఆఫ్ ప్రొటోకోల్ శ్రీ జె. ఎస్. ధామిజా (ఎడమ చివర), చెక్ రాయబారి శ్రీ కోహౌత్ (కుడి చివర) స్వాగత మిచ్చినప్పటి చిత్రం

రొడీషియాకు పెట్రోల్ చేరవస్తున్న గ్రీక్ నౌక

ఇప్పటికీ డర్బన్‌వైపుగా పురోగమిస్తున్నట్టు లండన్‌లో విఅధికారవర్గాల వివరణ

లండన్, ఏప్రిల్ 12—

రొడీషియాకు పెట్రోల్ తీసుకొనివెడుతున్న గ్రీక్‌నౌక "మాన్యుయేలా" డర్బన్ వైపుకే పురోగమిస్తున్నదని నే డిక్కడకు వార్తలు చేరాయి.

ఈ నౌక మొజాంబిక్‌లోని పెద్దరేవు లోరెంకో మార్క్విస్ వైపు వెడుతున్నట్టు అంతకుముందు వార్తలు చేరాయి. ఈ విషయాన్ని భద్రతా సంఘానికి తెలియజేస్తూ సమితిలో బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కారడాన్ ఉ థాంట్‌కు ఒక నివేదిక పంపారు.

మాన్యుయేలా నౌక ఆ రేవులో పెట్రోల్‌ను దింపి భూ మార్గంగుండా రొడీషియాకు పెట్రోల్ సరఫరాచేయగలదేమోనని సమితి వర్గాలవారు ఆందోళన చెందారు.

జోనావి నౌక

బీరా, (మొజాంబిక్) ఏప్రిల్ 12—

జోనావి నౌక రొడీషియన్ పెట్రోల్ పైప్‌లైన్‌కు కొద్దిగజాల దూరంలో వున్నదని, అయితే ఆ పెట్రోల్‌ను అక్కడదించే ఆలోచనతనకు లేదని ఆ నౌక మాస్టర్ చెప్పారు.

గ్రీక్ ప్రభుత్వం ప్రకటన

రొడీషియాకు పెట్రోల్ చేరకుండా నిరోధించడానికి చట్టబద్ధ్యా అన్నిరకాల చర్యలు తైకొన్నామని, అయినప్పటికీ ఫలితం లేకపోయినదని గ్రీక్ ప్రభుత్వం ఐక్యరాజ్య సమితికి తెలియజేసింది.

బీరా రేవు దిగ్బంధానికి కన్సర్వేటివ్ పార్టీ నిరసన

లండన్, ఏప్రిల్ 12—బీరాపై బ్రిటన్ నౌకా దిగ్బంధానికి నిరసనగా పెద్దఎత్తున ప్రదర్శనలు జరుపడానికి తాము సమాయత్తమౌతున్నట్టు పార్లమెంట్‌లోని కన్సర్వేటివ్ పార్టీలోని మితవాదులకు చెందిన "మ్యాడ్ క్లబ్" ఆదివారంరాత్రి ఒకప్రకటనచేసింది.

ఉ థాంట్‌కు బ్రిటిష్ ప్రతినిధి నివేదిక

న్యూయార్క్, ఏప్రిల్ 12— బ్రిటిష్ నౌకా దళం అటకాయించడంవల్ల బీరా రేవు నుంచి వెనుదిరిగిన గ్రీస్ నౌక మాన్యుయేలా నౌక మాస్టర్ తాను మొజాంబిక్‌లోని పెద్ద రేవు లోరెంకో మార్క్విస్‌కు వెళ్ళగలనని చెప్పినట్టు బ్రిటన్ నిన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌కు తెలుపబడింది.

గతశనివారంనాడు భద్రతామండలి అత్యవసర సమావేశంలో చేసిన తీర్మానాన్ని అనుసరించి లోరెంకో మార్క్విస్ రేవుకు వెళ్ళకుండా నౌకను నిరోధించే అధికారంగానీ, అక్కడ పెట్రోల్‌ను దింపకుండాచేసే అధికారంగాని బ్రిటన్‌కులేదు.

రొడీషియా పరిస్థితిపై పరిణామాలను ఎప్పటికప్పుడు భద్రతామండలి సభ్యులకు తెలియజేయగలనని బ్రిటన్‌చేసిన వాగ్దానం మేరకు లార్డ్‌కారడాన్ ఈ నివేదిక పంపారు.

బ్రిటిష్ నౌకా దళానికి చెందిన నౌక బెర్విక్ నౌక కెప్టెన్ డర్బన్ వెళ్ళ వలసిందిగా మాన్యుయేలా నౌకకు సూచించడం జరిగినదని, అయితే నౌకలో డర్బన్ చేరడానికి అవసరమైన మంచినీరు లేనందువల్ల లోరెంకో యార్క్విస్‌కు వెళ్ళడానికి మాన్యుయేలా నౌక మాస్టర్ అంగీకరించారని లార్డ్ కారడాన్ తన నివేదికలో పేర్కొన్నారు.

నిన్న ఉదయానికి మాన్యుయేలా నౌక లోరెంకో మార్క్విస్‌కు ఈశాన్యదిశగా 120 మైళ్ళదూరంలో వున్నదనికూడా అనివేదికలో బ్రిటిష్ ప్రతినిధి పేర్కొన్నారు.

ఆ నౌకపై బ్రిటిష్ విమానాలు గస్తీ చర్యలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికాలో లోరెంకో మార్క్విస్ రేవుకు అత్యంత ఆధునిక సౌకర్యాలుకలవు. అక్కడనుంచి పెట్రోల్‌ను రొడీషియాకు పైప్‌లైన్లు, లారీలలోగాని, లారీలలోగాని ట్యాంకులలోకాని, పంపవలసి వుంది.

మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ప్రతిపక్షం వాకౌట్

బొంబాయి, ఏప్రిల్ 12—మహారాష్ట్ర అసెంబ్లీలో నిన్న హోం మంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్ ఉల్లాస్ నగర్ సంఘటనపై చేసిన ప్రకటన వల్ల నిరసనగా ప్రతిపక్ష సభ్యులందరు సభనుంచి వాకౌట్ చేశారు.

హోం మంత్రి ప్రకటన అసంతృప్తికరమైనదని వారు అభివర్ణించారు.

బొంబాయికి సుమారు 30 మైళ్ళ దూరంలో వున్న ఉల్లాస్ నగర్‌లో నిర్వాసితులైన ప్రజలు నివసిస్తున్నారు. ఆ పట్టణంలో ఏప్రిల్ మూడవ తేదీన సంభవించిన దుస్సంఘటన పోలీసులు కాల్పులు జరపడానికి దారితీసింది.

ఈ సంఘటనపై శ్రీ కె. ఎస్. శోండ్‌గే మరి ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించ గోరిన వాయిదా తీర్మానాలను స్పీకర్ నిరాకరించారు.

పంజాబ్‌లో గోధుమపంట

29 లక్షల టన్నులవరకు లభించగలదని వార్త

చండీగఢ్ ఏప్రిల్ 12— పంజాబ్‌లో వర్షాభావం కారణంగా పంటలు దెబ్బతిన్నప్పటికీ, గోధుమపంట 29 లక్షల టన్నుల వరకు వుండవచ్చునని భావిస్తున్నారు. గత యేడాదిలో ఈపంట 34 లక్షల టన్నుల మేరకు చేతికి వచ్చింది.

గోధుమ కొత్త పంటలో రెండున్నర లక్షల టన్నులను నిల్వచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది; కాని గోధుమ మండలాల విషయమై కేంద్రప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై నిల్వచేయడం ఆధారపడి వుంటుందని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

స్వామి రాఘవాచార్య మహారాజ్ అస్తమయం

బెరెలీ, ఏప్రిల్ 12— స్థానిక ఆచార్య పీఠాధిపతి స్వామి రాఘవాచార్య మహారాజ్ మొన్న హృద్రోగంవల్ల కాలధర్మంచెందారు.

స్వామి రాఘవాచార్య దక్షిణ భారతానికి చెందిన వ్యక్తి, ఆయన వేదవిదుడు. వైష్ణవ మత వర్గాధిపతి, తత్వశాస్త్రంపై, గీతబోధనలపై ఆయన చేసిన ప్రసంగాలు మిక్కిలి ఖ్యాతి పొందాయి.

శాసనసభలో శాంతి పరిరక్షణలో గవర్నర్ అధికారాల సమస్య

—రాజస్థాన్ స్పీకర్‌చే కమిటీకి నివేదన

జైపూరు, ఏప్రిల్ 12—

శాసనసభలో గవర్నర్ ప్రసంగిస్తున్నప్పుడు సభలో క్రమశిక్షణను పరిరక్షించడంలో ఆయనకుగల అధికారాలేవో పరిశీలించి, తనకు వివేచించాలని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ రామ్ నివాస్ మిర్ధా హక్కుల కమిటీని కోరారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానంపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ స్పీకరు ఈ విషయాన్ని వెల్లడించారు.

శాసనసభలో ప్రసంగించినప్పుడు గవర్నర్ సభనుంచి పన్నెండు మంది సభ్యులను బహిష్కరిస్తూ ఉత్తర్వు చేయడం ద్వారా స్పీకర్ అధికారాలను దుర్వినియోగం చేసి, స్పీకర్ అధికారాలను, సభాహక్కులను ఉల్లంఘించినట్లు అతీర్మానం చెప్పుతున్నది.

ఫిబ్రవరి 26 వ తేదీన తాను అసెంబ్లీ బడ్జెటు సమావేశాన్ని ప్రారంభించినప్పుడు సభా కార్యకలాపాలను నిరోధించినందుకు పన్నెండుమంది ప్రతిపక్ష సభ్యులను గవర్నర్ బహిష్కరించారు.

రాజ్యాంగంలోగాని, రాజస్థాన్ అసెంబ్లీ నియమావళిలోగాని ఇందుకు సంబంధించిన నిర్దిష్టమైన నిబంధన ఏదీలేదని స్పీకర్ అన్నారు.

అంతే కాకుండా పార్లమెంటులో గాని, మరొక రాష్ట్ర శాసనసభలోగాని ఇదివరకే నన్నడు ఇట్టి సంఘటన జరిగి వుండలేదని కూడా శ్రీ మిర్ధా తెలిపారు.

ఇది క్లిష్టమైన, వివాదాస్పదమైన అంశంగా పరిణమించిందని, కావున ఈ విషయంలో లేవనెత్తిన సభాహక్కుల సమస్యను పరిశీలించి నార్థం హక్కుల కమిటీకి నివేదించడానికి సిద్ధయిందనని శ్రీ మిర్ధా ప్రకటించారు.

ఉత్తర మద్రాసు పట్టభద్రుల నియోజకవర్గంనుంచి మద్రాసు శాసన మండలికి శ్రీ ఎం.ఆర్. దామోదరన్ ఎన్నికైనట్టు కడలూరు వార్త.

నిర్బంధ సైనిక శిక్షణ ప్రతిపాదన

పరిశీలనలో కలదని లోకసభలో శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 — కొన్ని ప్రత్యేకమైన తరగతులకు నిర్బంధ సైనిక శిక్షణ గరపాలన్న ప్రతిపాదన "ఇప్పటికీ ప్రాథమిక పరిశీలన"లో కలదని రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నిన్న లోకసభలో చెప్పారు.

ఒకప్రశ్నకు శ్రీ థామస్ సమాధానం చెబుతూ ఈ పథకానికి ప్రజలనుంచి ఆదరణ లభించలేదని, ఇది ప్రస్తుతం జాతీయరక్షణ మండలికి చెందిన సైనిక వ్యవహారాల ఉపసంఘం పరిశీలనలో కలదని వివరించారు.

బాలికలకు ఎన్. సి. సి. శిక్షణను నిర్బంధంచేసే ప్రతిపాదన ఏదీలేదని ఆయన ఒకప్రశ్నకు బదులు చెప్పారు.

శ్రీ సిద్ధాంతి అడిగిన ప్రధానమైన ప్రశ్నకు బదులుచెబుతూ ఎన్. సి. సి. శిక్షణలో ప్రస్తుతం ఎట్టి మార్పు ప్రతిపాదించలేదని అన్నారు. ప్రస్తుతం ఎన్. సి. సి. శిక్షణ యూనివర్సిటీలలోను, డిగ్రీ కాలేజీలలోను దేహదార్ఢ్యం కలవారందరికి తప్పనిసరి అని ఆయన అన్నారు.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

వైద్యశ్రీగ్రంథేరఘురామ గుప్తగారి పర్యటన

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, లోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు (కిరుపు నొప్పులు), నన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరినపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు. 5/- లు.

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక: ఔషధములు తీసుకొనగోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి, తీసుకొనవచ్చును. ఔషధమునకు అర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసుకోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు ఇవ్వబడవు.

కడప: 17 ఏప్రిల్ ఆది. ఉ. 8 గం. నుండి సా. 2 గం. వరకు అప్పుఅయ్యర్ హోటల్ ఫోన్ నం. 39.

తిరుపతి: 18 వ తేదీ ఏప్రిల్ సోమ — ఉ. 8-30 నుండి సా. 4-00 వరకు డాక్టర్ గోపీనాథ్‌గారి ఇల్లు, గంగాంధ్ర మండపం వీధి.

బంగోలు: 19 ఏప్రిల్-మంగళ-వగలు 2 నుండి సా. 6 గం.వరకు కొచ్చిన్ కేఫ్.

చీరాల: 20 ఏప్రిల్ బుధ ఉ. 9 నుండి సా. 4 గం. వరకు, ఉడిసి లాడ్జి.

విజయవాడ: 21 ఏప్రిల్— గురు — ఉ. 9 గం. నుండి సా. 6 గం. వరకు 22 శుక్రవారం ఉ. 8-30 నుండి 12-00 గం. వరకు మోదరన్ కేఫ్ గవర్నరుపేట, ఫోను నెం. 2533.

బందరు: (మచిలీపట్నం) 23 ఏప్రిల్-శనివారం - ఉ. 8-30 నుండి సా. 2 గం. వరకు ఇంద్రభవన్ హోటల్, ఫోను నెం. 16.

తాడేపల్లిగూడెం: 24 ఏప్రిల్— ఆది — వగలు 2 నుండి సా. 6 గం. వరకు, మెయిన్ రోడ్డు., శాంతినివాస్.

రాజమండ్రి: 25 ఏప్రిల్ - సోమ - ఉ. 9 గం. నుండి సా. 6 గం. వరకు 26 మంగళవారం ఉ. 9 నుండి 12 గం. వరకు జిల్లాలాడ్జి. జండాపంటా వీధి.

కాకినాడ: 27 ఏప్రిల్ - బుధ-ఉ. 9 నుండి సా. 4 గం వరకు సత్యా లాడ్జింగు మంత్రప్రగడవారి వీధి.

ఖమ్మంమెట్టు: 29 ఏప్రిల్ శుక్ర ఉ. 9 నుండి సా. 4 గం. వరకు పైసూరుకేఫ్, పైకా రోడ్డు ఫోను నెం. 166.

హనుమకొండ: 30 ఏప్రిల్-శని-ఉ 9 నుండి సా. 4 గం. వరకు అన్నపూర్ణాలాడ్జి

హైదరాబాద్: 1 మే-ఆది-వగలు 2 నుండి సా. 6 గం. వరకు, మరియు సోమ ఉ. 8 నుండి 11 గం. వరకు, శంకర్ షేర్ హోటల్, అఫ్జల్ గంజ్, ఫోను 41817.

కర్నూలు: 3 మే మంగళ ఉ. 9 నుండి సా. 5 గం. వరకు రవిప్రకాశ్ లాడ్జింగ్, ఫోను 300.

ఒంగోలు: 4 మే, బుధ వగలు 2 నుండి సా. 6 గం. వరకు, గార్డెన్ హోటలు, ఆదోని బస్‌స్టాండు వద్ద ఫోన్ 236.

అనంతపురం: 5 మే గురు, వగలు 2 నుండి సా. 6 గం. వరకు మరియు శుక్రవారం ఉ. 9 నుండి వగలు 12 గం. వరకు శాంతినివాస్, రిపైరింగ్ రూమ్సు.

హిందూపురం: 7 మే శనివారం ఉ. 9 నుండి సా. 4 గం. వరకు నంజుండేశ్వర బిల్డింగ్సు.

ఫోన్ నెం. 22
టెలిగ్రామ్సు "LEPSIN" (లెప్సిన్)
మార్కాపురం (P. O.)
కర్నూలు జిల్లా, (ఏ. పి.)

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రొడక్ట్సు,
పి. బి. నెం. 20.

వియత్నాం సమస్యపై ఇండియా విధానాలు

భారత విదేశాంగశాఖ వివేదికలోని అంశాలపై శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

వియత్నామ్ సమస్యపై ఇండియా అభిప్రాయాలు తెలుపుతూ విదేశాంగ మంత్రిత్వ శాఖ వివేదికలో పేర్కొనడం, భారత ప్రభుత్వ విధానాలను పునరుద్ఘాటించడం మాత్రమేనని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, ఢిల్లీలోని అమెరికా దౌత్య ప్రతినిధికి చెప్పినట్టు అధికార వర్గాలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు.

అమెరిగా దౌత్య ప్రతినిధి శ్రీ గ్రీవి విదేశాంగ శాఖ వివేదిక లోని అంశాలపై వివరణలు కోరే నిమిత్తం నిన్న శ్రీ స్వర్ణసింగ్‌ను కలుసుకున్నారు.

భారత దేశాంగశాఖ ప్రకటించిన వివేదిక, అంతర్జాతీయ సమస్యలపై విధానాలను కొత్తగా ప్రకటించడానికి ఉద్దేశించినది కాదని, ఇండియాకు సంబంధించినంత వరకు ప్రపంచ వ్యవహారాలను సమీక్షించడం జరిగిందని శ్రీ స్వర్ణసింగ్ శ్రీ గ్రీవికి చెప్పినట్టు అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

వివేదికలో వియత్నామ్‌పై గల ప్రకరణాన్ని భాగాలుగా చదవరాదని, మొత్తంగా చదవాలని శ్రీ స్వర్ణసింగ్ అమెరికన్ దౌత్య ప్రతినిధికి సూచించారు.

(వియత్నామ్ సమస్యపై శాంతియుత పరిష్కారాన్ని సాధించడానికి చేరువయ్యేనిమిత్తం యుద్ధ చర్యలను, విదేశ జోక్యాన్ని విరమించాలని పై వివేదికలో పేర్కొనబడింది)

వియత్నామ్‌లో పోరాటాన్ని విరమించి దక్షిణ వియత్నామ్ నుంచి అమెరికా సేనలు వైదొంగాలని ఈ వివేదికలో చేసిన ప్రకటనపట్ల వాషింగ్టన్‌లోని అమెరికా ప్రభుత్వాధికారులు కోపం వచ్చినట్టు ఇక్కడ కు వార్తలు వచ్చాయి.

పెత్తందారు

"పీడకల"



SUVARN

నెహ్రూ స్మారక సంఘం ఆధ్వర్యాన ఢిల్లీలో అకాడమీ స్థాపన

—డాక్టర్ కరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

జవహర్‌లాల్ నెహ్రూ స్మారకసంఘంవారు ఢిల్లీలో నెహ్రూ అకాడమీని, ప్రతి రాష్ట్రంలో చిన్నపిల్లల సౌకర్యార్థం 'జవహర్ భవనాలను' నెలకొల్పాలని నిర్ణయించినట్టు స్మారక సంఘ కార్యదర్శి డాక్టరు కరణ్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఏడు కోట్ల రూపాయల ఖర్చుతో నెలకొల్పనున్న ఈ అకాడమీ నెహ్రూ అత్యంత శ్రద్ధచూపే కొన్ని సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుంది.

ఈ అకాడమీ ప్రత్యేకంగా ఉన్నతవిద్యకు పరిశోధనలకు కేంద్రస్థానంగా ఉంటుంది.

ఈ అకాడమీ నిర్మాణానికి నాందీప్రస్తావనగా సత్వవర్తనను తోడిందే ఒక పాఠశాలను ముందుగా స్థాపించడం జరుగుతుందని డాక్టర్ కరణ్‌సింగ్ అన్నారు.

సమాజ శాస్త్రం, మనో విజ్ఞానశాస్త్రం, మానవ వికాసశాస్త్రం, రాజనీతిశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, గణితశాస్త్రం మొదలైన విషయాలన్నీ దీంట్లో బోధిస్తారు. ఈ అకాడమీలో జాతీయ అంతర్జాతీయంగా ప్రఖ్యాతిపడినవి పేదావులు వుంటారని అనుకుంటున్నారు. అకాడమీ డైరెక్టర్‌గా మాత్రం భారతీయుడు ఉంటారు.

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీకి ఈ అకాడమీకి సంబంధం లేదు. దీనిని కేవలం స్మారకసంఘం నిర్వహిస్తుంది. లేబరేటరీ, లైబ్రరీ మొదలైన సౌకర్యాలకు సంబంధించి మాత్రం దీనిని యూనివర్శిటీకి తోడిస్తారు.

ఈ అకాడమీకి సంబంధించే లేబరటరీ, గ్రంథాలు మొదలైన విషయాలను ప్రపంచంలో ఎక్కడి నుంచి సహాయం వచ్చినా ఈ స్మారకసంఘం అహ్వానిస్తుంది

వెయ్యిమంది ఉండి చదువుకోడానికి ఈ అకాడమీ నదుపాయాలు కలిగించుతుంది.

కిరసనాయిల్ సరఫరా పరిస్థితి

త్వరలో మెరుగుపడగలదని లోకసభలో అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— వివిధ రాష్ట్రాలకు కేటాయించిన కిరసనాయిలు కోటాలు ఆయా రాష్ట్రాలకు సకాలంలో చేరేటట్టు చూడడానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యల పరిణామంగా దేశంలో కిరసనాయిలు సరఫరా పరిస్థితి మెరుగుపడగలదని పెట్రోలియం, రసాయనాల శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

వెనుకటి ప్రాంతాలవారు కోటావద్దకంటె ప్రస్తుతం అమలులోవున్న రాష్ట్రాల వారీ కోటావద్ధతి మేలైనదని ఆయన అన్నారు.

ప్రస్తుతపు కోటాప్రమాణాలపై పునఃపరిశీలన జరగాలన్న ప్రతిపాదనకూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నదని కూడా ఆయన అన్నారు.

రేడియో సమాచార మంత్రివద్దకు ఫిల్మ్ పరిశ్రమ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 — రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నిన్న ఫిల్మ్ పరిశ్రమ ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ ఈ పరిశ్రమ [illegible] చెప్పారు.

ఇండియా ఫిల్మ్‌లు, విదేశ ఫిల్మ్‌లమధ్య సెన్సార్‌షిప్‌లో వివక్షణ పాటించబడుతున్నదనే విషయాన్ని చర్చించడానికి వచ్చిన ఫిల్మ్ ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ శ్రీ రాజ్‌బహదూర్ పై విధంగా అన్నారు.

ఈ బృందంలో శ్రీయుతులు బి. ఆర్. చోప్రా, యష్ చోప్రా, సాధన, సునీల్‌దత్, రాజేంద్రకుమార్, రవి ఉన్నారు.

తూర్పుపాకిస్తాన్ నుంచి ఇండియాకు ఎనిమిది లక్షలమంది శరణార్థులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— 1964 జనవరి నుంచి 1965 ఆగస్టు వరకు తూర్పు పాకిస్తాన్ నుంచి ఎనిమిది లక్షలమంది ప్రజలు ఇండియాకు వచ్చారు. వీరిలో 4,99, 519 మంది పశ్చిమ బెంగాలుకు. 1,83,324 మంది అస్సాంకు, 1,14,694 మంది త్రిపురకు వచ్చారు.

పునరావాస శాఖ ప్రకటించిన 1965-66 నివేదిక ప్రకారం ఈ శరణార్థుల సౌకర్యార్థం 445 90 కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్టు తెలుస్తున్నది.

జక్కంపూడి కేసులో చార్జిషీట్ దాఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11— జక్కంపూడి వద్ద గత నెలలో బస్సును అటకాయించి ముగ్గురను హత్యకావించిన సందర్భంలో విజయవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కె. జగన్నాథరాజు, స్థానిక ప్రెస్ ఎలీ డిస్ట్రిక్టు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ రాజశేఖరరెడ్డి ఎదుట 25 మంది ముద్దాయిలపై నేడు ఐ. పి. సి 147, 148, 302 సెక్షనుల ననుసరించి చార్జిషీట్ దాఖలు చేశారు.

బర్మా భూభాగాన్ని వినియోగించుకుంటున్న మిజో విద్రోహులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— మిజో, నాగ విద్రోహులు బర్మా భూభాగాలను తమ స్థావరాలుగా వినియోగించుకొని పాకిస్తాన్‌లోకి పోయే విషయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం బర్మా ప్రభుత్వం దృష్టికి తెచ్చిందని శ్రీ రిషాంగ్ కీషింగ్ ప్రశ్నకు సమాధానంగా విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నిన్న లోకసభలో చెప్పారు.

బర్మా ప్రభుత్వం మనతో సహకరిస్తున్నదని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికకు అమెరికా సహాయం

వాషింగ్టన్‌లో చర్చలకు 17వ తేదీన అశోక్ మెహతా బృందం పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— ఇండియా చతుర్థ ప్రణాళికకు విదేశ సహాయం సమస్యలపై అమెరికా ప్రభుత్వ ప్రతినిధులతోను ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతోను చర్చలకై ప్లానింగ్ మంత్రి అశోక్ మెహతా నాయకత్వాన భారత ప్రతినిధివర్గం ఈనెల 17 వ తేదీన వాషింగ్టన్ బయలుదేరుతున్నది.

ఇండియా చతుర్థ ప్రణాళికకు మొత్తం 750 కోట్ల డాలర్ల మేరకు విదేశద్రవ్యం అవసరం కాగలదట, ఈ ప్రణాళిక కాలంలో పాత బాకీలక్రింద విదేశాలకు చెల్లించవలసిన మొత్తాలు కూడా ఈ అంచనాలో చేరి వున్నాయి.

చతుర్థ ప్రణాళిక స్థూల స్వరూపం వివిధ రంగాలలో అమలుచేయదలచిన కార్యక్రమాలపైన శ్రీ మెహతాచర్చలు జరుపుతారు.

ఈ ప్రతినిధివర్గం మే మూడవ తేదీన తిరిగి ఇక్కడకు వస్తుంది.

తృతీయ ప్రణాళిక అయిదవ సంవత్సరానికి అమెరికా వాగ్దానం చేసిన 43.5 కోట్ల డాలర్లలో 15 కోట్ల డాలర్లకు మాత్రం విడుదల చేయడం జరిగింది. ఇండియా, అమెరికాల ఆర్థిక సంవత్సరాలు రెండూ త్వరలో ముగియనున్నందున ఈ పద్దుక్రింద మిగిలిన మొత్తాన్ని విడుదలచేయడం జరుగదని తెలుస్తున్నది.

డాక్టర్ ఆత్మారామ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్‌గా డాక్టర్ ఆత్మారామ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. డాక్టర్ ఆత్మారామ్ ప్రస్తుతం కలకత్తాలోని సిరామిక్ పరిశోధన సంస్థ డైరెక్టర్‌గా వున్నారు. ప్రస్తుతం ఈ సంస్థ డైరెక్టర్ జనరల్‌గావున్న డాక్టర్ హన్సేస్ జహీర్ నవంబర్ ఆరవ తేదీన రిటైరుకాగానే డాక్టర్ ఆత్మారామ్ అవధిని స్వీకరిస్తారు.

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 11 వ తేదీన మలేసియా ప్రధానికి పంపిన ఒక సందేశంలో రెండు దేశాలమధ్య సంబంధాలు మరింత బలపడగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

నేపాల్‌కు ఇండియా ఆర్థిక సహాయం

ఇతోధికం చేసే విషయం పరిశీలించగలమని ప్రధాని ఇందిరాగాంధి హామీ

న్యూఢిల్లీలో శ్రీ భాపాతో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 —

ఇండియా చతుర్థ ప్రణాళికను రూపొందించే టప్పుడు ఇండో-నేపాల్ ఆర్థిక సహకారానికి సంబంధించిన అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదూర్ భాపాకు హామీ యిచ్చినట్టు తెలియవచ్చింది.

ఉభయ దేశాల నాయకులకు మధ్య నేటి ఉదయం జరిగిన సంభాషణలో శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ భాపాకు పై విధంగా హామీ యిచ్చారు.

నేపాల్ కొత్త ప్రణాళికలో వ్యవసాయ రవాణా రంగాలలో అభివృద్ధి పథకాలకు ఇండియా నుంచి మరింతగా ఆర్థిక సహాయాన్ని శ్రీ భాపా కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధి శ్రీ భాపాతో మాట్లాడుతూ నేపాల్ అభివృద్ధి పట్ల ఇండియాకు విశేష సక్తి కలదని, ఇండియా చతుర్థ ప్రణాళికపై త్వరలో నిర్ణయం తీసుకోవలసి వున్నదని, నిర్ణయానికి రావడానికి ముందు ఇండో-నేపాల్ ఆర్థిక సహకారానికి సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.

నేటి ఉదయం ఏర్పాటైన సమావేశంలో 40 నిమిషాల పాటు సంభాషణలు జరిగాయి. వచ్చే గురువారం నాడు సంయుక్త ప్రకటన వెలువడగలదని భావిస్తున్నారు.

తాను ఇటీవల విదేశాలలో పర్యటించినప్పుడు, ఆయా దేశాల ప్రజలు ఇండియా ఎదుర్కొంటున్న చిక్కులను సరవగాహన చేసుకున్నారని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్ ప్రధానికి వివరించారు.

నేటి ఉదయం జరిగిన చర్చలలో కూడా తాష్కెంట్ ఒప్పందం ప్రస్తావనకు వచ్చింది. ఒప్పందంలోని అంశాలను శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ భాపాకు సౌకర్యంగా వివరించారు.

ఇండియా, పాకిస్తాన్‌ల శాంతియుతంగా అభివృద్ధి సాధించడం అవసరమని గట్టిగా అభిప్రాయపడుతున్నందువల్ల తాష్కెంట్ ఒప్పందానికి ఇండియా కట్టుబడి వుంటుందని భారత ప్రధాని పునరుద్ఘాటించారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య ఆర్థిక, సాంస్కృతిక సహకారం రెండు దేశాల సంబంధాలు పటిష్ఠం కావడానికి తోడ్పడగలదని, తద్వారా తాష్కెంట్ ఒప్పందంలో పేర్కొనబడిన అంశాలు ఫలించడానికి దారితీయగలదని ఆమె అన్నారు.

ప్రపంచ రాజధానులలో తాష్కెంట్ ఒప్పందంపట్ల హర్షం ప్రకటించారని, దాన్ని అమలు జరపడం పట్ల ఆతురత చూపుతున్నారని శ్రీమతి గాంధి శ్రీ భాపాతో చెప్పారు.

నేపాల్ సందర్శించ వలసిందిగా శ్రీమతి ఇందిరాగాంధిని శ్రీ భాపా ఆహ్వానించారు.

1955లో తాను భర్తతో కలసి వచ్చానని, ఈ యేడాదిలో నేపాల్ సందర్శించ గలనని తాను గట్టిగా చెప్పగలనని ఆమె పేర్కొన్నారు

చర్చలలో భారత ప్రధానికి విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్, స్టేట్ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా నేపాల్‌లో భారత రాయబారి శ్రీ శ్రీమన్నారాయణ తోడ్పడ్డారు.

ఆహార ధాన్యాల రవాణాలో రైల్వేల సహకారం

శ్రీ గోవిందమీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ఆహార ధాన్యాల రవాణాలో విమానాలు [illegible] సహకారం అందిస్తున్నవని, మరియు రాష్ట్రాల నుంచి తరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాల రవాణాలో ఎట్టి జాప్యం జరగరాదంటేనే ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ కేరళలో గత జనవరిలో దీర్ఘకాలిన సంతోభానికి కారణం రూపాయల్లో జాప్యం కారణం, సరఫరాలో కొరత అని ఆయన వివరించారు.

ఆహార ధాన్యాల సరఫరా తగినంతగా లేనందువల్ల నియంత్రణ రేషన్‌ను తగ్గించవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థతో రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించ లేదనడం వాస్తవం కాదని శ్రీ ఇంద్రజిత్ గుప్త ప్రశ్నకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం జవాబు చెప్పారు

కేరళలో తోటకార్మికుల లాంఛనపు సమ్మె

కొట్టాయం, ఏప్రిల్ 11— కొట్టాయం జిల్లాలో రబ్బరు, తేయాకు, తోటలలో పనిచేసే కార్మికుల జీతాల హెచ్చింపు, బోనస్ బకాయిల చెల్లింపులను కోరుతూ నేడు లాంఛనప్రాయంగా సమ్మెచేశారు.

రిక్షాను సిటీబస్ ఢీకొనగా ఇద్దరు వ్యక్తులకు గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11— గొల్లపూడి నుంచి పోరంకికి వెళ్ళే సిటీబస్ నేటిరాత్రి రైల్వేస్టేషన్ రోడ్‌పై, పెట్రోలుబంకులవద్ద ఒక రిక్షాబండిని ఢీకొన్నది.

రిక్షాడ్రైవర్‌కు, మరొకరికి దెబ్బలు తగిలాయి. వారిని స్థానిక గవర్నమెంట్ ఆస్పత్రిలో చేర్చారు. రిక్షా పాడైపోయింది.

1965 సంవత్సరంలో పారిశ్రామికాభివృద్ధి

లైసెన్సుల సంఖ్య తగ్గినప్పటికీ అనేక రంగాలలో అభివృద్ధి సాధన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—

1965 సంవత్సరంలో పారిశ్రామిక లైసెన్సుల సంఖ్యతో పాటు, విదేశ సహకారానికి సంబంధించిన లైసెన్సులు చాలా వరకు తగ్గిపోయినట్టు పారిశ్రామికశాఖ వార్షిక నివేదికను బట్టి తెలుస్తున్నది. మొత్తం మీద 1965 సంవత్సరంలో పారిశ్రామికాభివృద్ధి బాగానే జరిగింది.

1956 సంవత్సరాన్ని ఆధారంగా తీసుకున్నప్పుడు 1965 జనవరి అక్టోబర్‌నాటికి సగటు పారిశ్రామికోత్పత్తి 184 కు చేరింది. క్రితం సంవత్సరం అదే సమయంలో జరిగిన ఉత్పత్తి మీద ఇది 8 4 శాతం ఎక్కువ.

అనేక పరిశ్రమలలో ఇప్పుడున్న సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. ఉదాహరణకు పైర్లకు కావలసినదారం, పేపర్, పేపర్ బోర్డ్, పైర్లు, ట్యూబులు, సోడాయాష్, సిమెంటు, ఉక్కు కడ్డీలు, వైర్‌రాడ్లు డీజిల్ ఇంజన్లు, బాల్‌బేరింగులు, ఎలెక్ట్రికల్ మోటార్లు, కొన్ని కేబుల్స్, పైర్లు మొదలైనవాటి ఉత్పత్తి పెరిగింది.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య యుద్ధం ఉత్పత్తి పద్ధతిని పూర్తిగా మార్చివేసింది. విదేశ మారకం స్థితి గడ్డుగా తయారవడానికి దిగుమతి అయిన ముడిసరుకులు, విడిభాగాల మీద ఆధారపడే పరిశ్రమలస్థితి చాలా గడ్డుగా తయారైంది. అందుచేత దిగుమతి ప్రత్యామ్నాయాల కార్యక్రమం చేపట్టడంజరిగింది

1965 సంవత్సరంలో 546 లైసెన్సులే ఇవ్వబడ్డాయి, 1964 లో 783 లైసెన్సులు ఇవ్వడం జరిగింది. 242 విదేశ సహకారానికి సంబంధించిన వాటికి అనుమతి లభించింది. అంతకుముందు సంవత్సరం 405 వరకు ఈ సంఖ్య ఉన్నది.

ప్రభుత్వం పరిశ్రమలు పనిచేసే తీరుపట్ల ఈ నివేదిక సంతృప్తిని వెల్లడించింది. నేషనల్ ఇన్‌స్ట్రుమెంట్స్ లిమిటెడ్, హిందుస్తాన్ కేబిల్స్ లిమిటెడ్, నేషనల్ న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్ మిల్స్ లిమిటెడ్ అధికోత్పత్తిని సాధించాయి. అనులు జరుగుతున్న పథక ప్రాజెక్టులలో చెప్పకోదగినంత అభివృద్ధి కానవచ్చింది.

సముద్రతీర కేంద్రాలలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

ఫిలిప్పీన్స్ నిపుణుని సూచన

కాలికట్, ఏప్రిల్ 12 – ఇండియాలో సముద్రతీర ప్రాంతాలలో, ముఖ్యంగా దాన్ని కోస్తా కేంద్రాలలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి విశేషావకాశాలు కలవన్న అభిప్రాయాన్ని ప్రపంచాహార, వ్యవసాయ సంస్థ నిపుణుడు శ్రీ ఐ. రాన్‌క్విలా నేడు వ్యక్తపరిచారు.

సముద్రంలోతు ప్రాంతాలలో చేపలు పట్టడానికి దాన్ని కోస్తా వెంబడి మరొకటి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

ఈ ప్రదేశాలలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా చిన్నవని, వాటికి బదులు యంత్రసహాయంతో నడిచే పరికరాలను ప్రవేశపెట్టాలని ఆయన తెలిపారు.

ప్రపంచాహార, వ్యవసాయ సంస్థ సూచనకై ప్రపంచ పర్యటన జరుపుతున్న శ్రీ రాన్‌క్విలో ఫిలిప్పీన్స్‌తనకు అవసరమయిన చేపలో మూడింట ఒకవంతును అమెరికా, ఆఫ్రికా, జపాన్‌లనుంచి దిగుమతి చేసికొంటున్నదని ప్రకటించారు.

శ్రీ రాన్‌క్విలో ఫిలిప్పీన్స్ సముద్ర మత్స్య పరిశ్రమ విశాలాభివృద్ధి.

ఇండియానుంచి ఫిలిప్పీన్స్‌కు చేపలను ఎగుమతిచేయడానికి విశేషావకాశాలు కలవని ఆయన అన్నారు.

అయితే, ఇతర దేశాలతో ఇండియా పోటీచేయడం సందేహాస్పదమని, చేపలను ఎగుమతిచేసే ఇతర దేశాలలోకంటె ఇండియాలో ఉత్పత్తి, రవాణావ్యయం అధికమని ఆయన తెలిపారు.

కేంద్రం పరంగా భారీ ప్రాజెక్టుల నిర్మాణం

ఇరిగేషన్ శాఖ పద్దులపై లోకసభ చర్చలో పలువురు సభ్యులు సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

దేశంలోని భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేంద్రం చేపట్టి, తగు ఆర్థిక వనరులను సమకూర్చాలని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ బడ్జెటు పద్దులపై నేడు జరిగిన లోకసభ చర్చలో పలువురు సభ్యులు సూచించారు.

అంతర్రాష్ట్రీయ నదీ జలాల వివాదాల గురించి శ్రీ ఎన్. ఎన్. ద్వివేదీ కూడా సమర్థించి ఇరిగేషన్ వనరుల పూర్తి వినియోగం అరికితగిన జరుగకపోవడానికి నీటి తీరువా రేట్లు అధికంగా వుండడం ఒక కారణమని, అందువల్ల ఈ నీటి తీరువారేట్లు కొన్ని సౌకర్యమైన సిద్ధాంతాలపై ఆధారపడి వుండేటట్టు మారాలని శ్రీ ద్వివేది పేర్కొన్నారు.

శ్రీమతి సింగం లక్ష్మీబాయి మాట్లాడుతూ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల పట్ల కేంద్రం సవతి తల్లి వైఖరి అనుసరిస్తున్నదని విమర్శించారు ఈ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలు వ్యవసాయాభివృద్ధినిరగినంతగా సాధించడానికి సరిపోవని, దేశంలో సాగులోవున్న 23 కోట్ల ఎకరాలలో నూటికి 36 మంది లక్షల మాత్రమే ఇరిగేషన్ సౌకర్యాలు లభిస్తున్నవని ఆమె పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ పూర్తిచేయడంలో జరుగుతున్న ఆలస్యాన్ని ఆమె విమర్శించి, ఈ ఆలస్యం ఫలితంగా ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగిపోతున్నదని అన్నారు.

నాగభూమిలో పోరాట విరమణ ఏర్పాట్లు

ఢిల్లీ చర్చలలో నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

నిరుకు అధ్యక్షత వహించిన రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. వి. రాజు ప్రసంగిస్తూ కనీస సౌకర్యాలైనా లేక ప్రయాణీకులు ప్రత్యక్షతి ఎదుర్కొంటున్నారనీ, మరికొద్ది నెలలు మూడు సంవత్సరాలలో ప్రధాన ప్రధాన పట్టణ, మాత్రకాలలు, బస్సు మొదలగునవి కిక్కిరించగలమని అన్నారు.

నాగాశాంతి సంఘం సభ్యులు కూడా నేడు మంత్రిమండలి కార్యదర్శి శ్రీ ధర్మవీర్‌ను, హోంశాఖ కార్యదర్శి శ్రీ సింగ్‌ను నిన్న లోకసభ కొని పోరాట విరమణను కట్టుదిట్టంగా అమలుజరిపే విషయంపై చర్చలు జరిపారు.

ప్రధానంగా ఆరు పరిశీలకబృందం తరువాత మణిపూర్, అస్సాం, నాగాభూమి ప్రాంతాలకు వెళ్ళేటట్టు బృందాల ఏర్పాటు గరగాలని ఈ చర్చలలో అంగీకారం జరిగింది.

ఈ బృందాల సభ్యులు పర్యటనల సందర్భంలో గుర్తింపు కార్డులను వుంచుకొనాలని, తమ పర్యటనల వివరాలను స్థానికాధికారులకు తెలియపరచవలసి వుంటుంది. ఈ బృందాల సభ్యుల కార్యక్రమంతో పూర్తిగా సహకరించవలసినదిగా ఆయా ప్రాంతాల అధికారులకు సూచనలు ఇవ్వాలని కూడా ఈ చర్చలలో అంగీకారం జరిగింది.

బస్సు ప్రయాణీకులకు అధిక సౌకర్యాలు

శ్రీ వి. వి. రాజు హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 12— నార్కెట్ పల్లిలో ఆర్. టి. సి. విశ్రాంతి భవనానికి నిన్న ప్రారంభోత్సవం చేస్తూ ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వి. రాజు చేసిన ప్రసంగం వివరాలివి

విజయవాడ-హైదరాబాద్ మార్గంలో రద్దీ ఎక్కువవుతున్న దృష్ట్యా గుంటూరు జిల్లాకు నాగార్జునసాగర్ ద్వారాకాక మరొక కొత్తమార్గం ఏర్పాటు చెయ్యవలసిందిగా ప్రభుత్వానికి సూచించామని శ్రీ రాజు అన్నారు.

నల్గొండ, మిరియాలగూడెం ద్వారా వాడపల్లి వద్ద కృష్ణపై వంతెన నిర్మించి గుంటూరుకు సరాసరిమార్గం ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు.

నల్గొండ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఆడుట్ల లక్ష్మీ నరసింహారెడ్డి ప్రసంగిస్తూ దూర ప్రాంతాలకు వెళ్ళే బస్సులేవీ నల్గొండ మీదుగా వెళ్ళడం లేదన్నారు. వీనిలో బస్సుల సంఖ్య పెంచాలని ఆయన అన్నారు.

అంతకు ముందు రోడ్డు రవాణా సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎ. వి. రామారావు ప్రసంగిస్తూ రాకపోకల మొదలగు ప్రాంతాలకు చెల్లే ప్రయాణీకులు రైళ్లలో కంటే బస్సులలో ఎక్కువ వెళ్లుతున్నారని, దినదినం ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నదన్నారు.

ప్రజా సంబంధాల అధికారి శ్రీ గాదేపల్లి జగన్నాథం వందన సమర్పణ చేశారు.

పంజాబ్ విభజన సందర్భంగా సరిహద్దుల నిర్ణయానికి కమిషన్

త్వరలోనే నియామకానికి కేంద్రమంత్రివర్గం నిర్ణయం: అక్టోబర్ రెండవ తేదీనాటికి కొత్త రాష్ట్రాల అవతరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 11—

ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రం విభజన ఫలితంగా ఏర్పడే కొత్త రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించే నిమిత్తం ఒక కమిషన్‌ను ప్రభుత్వం త్వరలో నియమించనున్నది.

వచ్చే మే నెలలో గానీ వివేదికను సరమైన ఏర్పాట్లను సాధ్యమైనంత త్వరిత గతిని ముగించడం జరుగుతుందని, బహుశా వచ్చే అక్టోబర్ రెండు (గాంధీ జయంతి) నాటికి నూతన రాష్ట్రాల అవతరణ జరుగగలదని భావించబడుతున్నది.

సమర్పించవలసిందిగా ప్రభుత్వం ఈ కమిషన్‌ను కోరగలగదట, ఆ తరువాత కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అవసరమైన చర్యలను తీసుకొనడం జరుగుతుంది.

నేడు జరిగిన కేంద్రమంత్రివర్గ సమావేశంలో పై అంశాలపై నిర్ణయం జరిగింది. కొత్త రాష్ట్రాల ఏర్పాటు సమస్యలపై నేడు మంత్రివర్గం అసంపూర్తి చర్చలు జరిపింది. ఈ వారంలోనే జరిగే మరొక సమావేశంలో తిరిగి ఈసమస్యపై చర్చలు జరుగుతాయి.

నూతన రాష్ట్రాల అవతరణ జరిగేవరకు మధ్యంతర కాలంలో [illegible] రాష్ట్రపాలనను పరిపాలన్న [illegible] మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చింది. ఈ చర్యను తీసుకొనవలసిన అవసరం ప్రస్తుతానికేదీ లేదన్న అభిప్రాయం వ్యక్తమైనట్టు తెలుస్తున్నది.

గత నెలలో పార్లమెంటులో హోంమంత్రి ఈసమస్యపై చేసిన ప్రకటనలో హరియానా రాష్ట్రం ఏర్పాటు కాగలదన్నభావం వ్యక్తంగా వున్న ఫలితంగా హరియానా రాష్ట్ర నిర్మాణం జరగగలదని తిరిగి ప్రకటనచేయవలసిన అవసరం లేదన్న భావంకూడా వ్యక్తమైనది.

పంజాబీ, హరియానా రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని, హైకోర్టు ఏర్పాటు మొదలైన సమస్యలపైకూడా స్థూలంగా పరిశీలన జరిగింది కొత్తగా ఈ ఉమ్మడి ఏర్పాట్లు జరిగినా వీటి కొనసాగింపు సమస్యపై తమకు తోచిన నిర్ణయాన్ని చేసుకునే స్వేచ్ఛ కొత్త రాష్ట్రాలకు వుండాలన్న అభిప్రాయం వ్యక్తమైనది.

విభజనకు సంబంధించిన కార్యక్రమం జరుగుతూనే దీనిపై పంజాబ్ శాసనసభ సమావేశాన్ని ఏర్పాటుచేసి ఈ ఏర్పాట్లపై చర్చించి, ఆమోదించే అవకాశాన్ని శాసనసభకు కల్పించడం జరుగుతుంది.

పంజాబ్‌లోని గిరిజన ప్రాంతాలను కలిపి విశాల హిమాచల్‌ప్రదేశ్‌ను ఏర్పాటు చేయడానికై రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం వున్నదట.

సరిహద్దు నిర్ణాయక కమిషన్ పరిశీలించవలసిన అంశాలను రూపొందించడంజరుగుతుందని, కొత్త రాష్ట్రాల అవతరణకు అవసరమైన అంశాలను కూడా ఇందిరా గాంధి అంగీకరించినట్టు అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

జపాన్, భారత దేశాల మధ్య సైనిక సహకార సమస్య

లోకసభలో దినేశ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 — జపాన్, ఇండియాలమధ్య సైనిక రంగంలో సహకారం వుండాలనే ప్రతిపాదన ఏదీలేదని నేడు లోకసభలో డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ప్రశ్నకు సమాధానంగా విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ అన్నారు.

ఈరెండు దేశాలమధ్య ఇప్పుడు సుహృద్భావ సంబంధాలు వున్నాయని, ఇకముందు కూడా ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో ఈ సంబంధాలను దృఢతరం చేయడానికి మనం కృషిచేస్తామని ఆయన అన్నారు.

టోక్యోలో జరిగిన ఆసియా పార్లమెంటరీ యూనియన్ సమావేశంలో జపాన్ మాజీ ప్రధానమంత్రి తైనా విశేషాంగ విధానానికి వ్యతిరేకంగా సమైక్యత ఉండాలన్న విషయంపై ప్రభుత్వ అభిప్రాయమేమని అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ దినేశ్ సింగ్ పై విధంగా అన్నారు.

నేపాల్ పర్యటనకు ఇందిరకు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— వీలుచిక్కినప్పుడు నేపాల్‌లో పర్యటనకు రావలసిందిగా ప్రధాని ఇందిరా గాంధిని నేపాల్ ప్రధాని సూర్యబహదూర్‌భాపా నేడు ఆహ్వానించారు. నేపాల్ ఆహ్వానాన్ని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించినట్టు అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

రష్యా గొప్ప సర్వేటివ్ రాష్ట్రంగా మారినదట

'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్యాఖ్య

న్యూయార్క్, ఏప్రిల్ 12 — సోవియెట్ యూనియన్ "ప్రపంచంలోని గొప్ప కన్సర్వేటివ్ రాజ్యాలలో ఒకటిగా" మారినదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వర్ణించింది.

మాస్కోలో గత వారం ముగిసిన సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ 23వ మహాసభ ప్రపంచంలో విప్లవ వ్యాప్తికంటే దేశంలో ఆర్థిక పురోభివృద్ధి సాధించడానికి అంతర్జాతీయ సుస్థిరత అవసరమని నిరూపించినదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

ఆ పత్రికతన సంపాదకీయంలో ఇంకా ఇలా పేర్కొన్నది

"వేతనాలు, పెన్షన్‌ల హెచ్చింపుకు, నిర్మాణోత్పాదక వస్తువులధరలను తగ్గించడానికి, ఎంచి [illegible] సంస్థలకు తగ్గుచేయడానికి కొత్త సంబంధాన్ని ప్రధాని కోసిగిన్ చెప్పినప్పుడు మహానది ప

వరంగల్‌లో ప్రజలు నిర్మిస్తున్న ధర్మశాల

రెండు లక్షలు వ్యయంకాగల పథకానికి శ్రీ చెంచురామానాయుడుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) వరంగల్, ఏప్రిల్ 12—

ఇక్కడి ఎం జి ఎం అనుపత్రి ముందు రెండు లక్షల వ్యయంతో ప్రజలు నిర్మించనున్న గాంధిస్మారక ధర్మశాల పథకానికి ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడు మొన్న శంకుస్థాపన జరిపారు.

కవిరాజు సంస్మరణ సభలో శ్రద్ధాంజలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12— ఆంధ్ర విశ్వాసాలపైన, మూఢాచారాలపైన తన జీవితకాలమంతా నిరంతరం సమరం సాగించిన మహావీరుడు, సంస్కర్త, మహాకవి శ్రీ త్రిపురనేని రామస్వామి యని మొన్న సాయంత్రం ఇక్కడ రామమోహన లైబ్రరీలో జరిగిన కవిరాజు సంస్మరణ సభలో వక్తలు పేర్కొన్నారు.

శ్రీ యర్రోజు మాధవాచార్యులు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కలపాల సూర్యప్రకాశరావు స్వాగతం చెప్పారు.

శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ కవిరాజు, శ్రీ రజారామోహనరాయ్ కోవకు చెందిన వ్యక్తియని కొనియాడారు.

శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రసంగిస్తూ అంధవిశ్వాసాల మత్తు మైకంలో వున్న సమాజంపై కవిరాజు ఒక చురకవేసి మేల్కొల్పారన్నారు.

నభా ప్రారంభకులు శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, శ్రీ త్రిపురనేని విశాలభావాలుగల వ్యక్తియని అన్నారు.

శ్రీ యర్రోజు మాధవాచార్యులు అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ త్రిపురనేని అనేక గ్రంథాలు రచించారని, మహాకవులని అయన పేర్కొన్నారు.

శ్రీ కొండవీటి వెంకటకవి, శ్రీ కనుమత రెడ్డి వెంకటరెడ్డి ప్రసంగించారు.

శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

సభానంతరం శ్రీ జె. వి. సుబ్బారావు ఏకపాత్రాభినయం చేశారు.

పార్ట్‌టైం హిందీ ఉపాధ్యాయులు

గణపవరం సమితిలో ఉద్యోగాలలో చేర నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 12— గణపవరం పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది. నెలకు రు. 35 వేతనంపై పార్ట్‌టైం హిందీ ఉపాధ్యాయులను నియమించగా జీతం తక్కువ, రెండు లేక మూడు పాఠశాలలకు ఒకే ఉపాధ్యాయుడు అయినందున వారు ఉద్యోగాలలో చేరలేదని సమావేశంలో ప్రకటించారు.

అధ్యక్షులు శ్రీ జూరల్లి వేంకటరామయ్య గత సంవత్సరంవలె ఈ సంవత్సరంకూడ రు. 70 వేలు మంజూరుకాగా రు. 22 వేలు మాత్రమే లభ్యం అయినందున రైతుల నుంచి విత్తనాలు సేకరించడంలో విఫలమైనట్లు ప్రకటించారు. జల్లపాలెం సర్పంచ్ శ్రీ కె వి. నరసింహారావు విత్తనాలు సేకరణ గురించి సభాలంలో తెలియచేయని అధికారుల పైఖరి విరసించారు.

వివాహ మహోత్సవాలు

రేపల్లె, ఏప్రిల్ 12.స్థానిక ప్రముఖన్యాయవాది శ్రీ మంకర పూర్ణచంద్రరావు కుమార్తె సౌభాగ్యవతి రత్నకుమారిని వల్లెకోట కు చెందిన శ్రీ వేమూలపల్లి రామకృష్ణారావుకు ఇచ్చి మొన్న వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిపారు. పెక్కుమంది ప్రముఖుల శుభాశీస్సులను ఆశీర్వదించారు.

* * *

బందరు, ఏప్రిల్ 12—శ్రీ చిలంకుర్తి వెంకట శేషావతారం కుమారుడు చిరంజీవి వెంకటరత్నంకు శ్రీ నరహరశెట్టి వెంకట సుబ్బారావుపుత్రిక సౌ గ్యవతి అనసూయను ఇచ్చి చిలకలపూడి దేవస్థానంలో మొన్న వివాహం జరిపారు.

* * *

బందరు, ఏప్రిల్ 12—శ్రీ గోవిశెట్టి నాగేశ్వరరావు కుమార్తె సౌభాగ్యవతి నాగమీర అంజనాదేవిని శ్రీ వి. సూర్యప్రకాశరావు పుత్రుడు చిరంజీవి వెంకట శివకుమార్గవర ప్రసాదరావుకు ఇచ్చి మొన్న వివాహం జరిపారు.

విజయవాడలో పాల ఉత్పత్తిదారుల సమావేశం

నూజెళ్ళ, ఏప్రిల్ 12—విజయవాడ పాలపథకంలోని పాల ఉత్పత్తి దారులు ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో సమావేశమై పాలపథకానికి సంబంధించిన సమస్యలను చర్చించాలని నిర్ణయించారు.

సూపరింటెండెంట్ డాక్టర్ ధర్మారావు నేతృత్వంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఇక్కడి ఎం. జి. ఎం. అనుపత్రి వైద్య సౌకర్యాలు విస్తృతం కావడంతో అనుపత్రిలోని ఆరు వందల పడకలు ఏ మూలకు సరిపోవడంలేదు.

లోన చేరిన రోగుల పరిచర్యల నిమిత్తం వచ్చి వుంటున్నవారితో హాస్పిటల్ చుట్టు ఒక పల్లెటూరు తిరునాళవలె వుంటున్నది. వందలమంది ఆరు బయట వంట చేసుకొని రాత్రుళ్ళు ఆరు బయటనే పడుకొంటున్నారు. చుట్టు ప్రక్కల వందల మైళ్ళ దూరం నుంచి పసిపిల్లలతో సహా వచ్చివుంటున్నారు.

ఈ హృదయవిదారక దృశ్యం చూడలేక స్థానిక వ్రతా ప్రతినిధులు, పెద్దలు రోగుల పరిచారకులకు ఎండ, వాన, చలినుంచి రక్షణ కల్పించడానికి ఇక్కడ ఒక దర్మసత్రం నిర్మించవలసిన అవసరం గుర్తించి ప్రయత్నాలు సాగించారు. రీజినల్ కమిటీ చైర్మన్ శ్రీ హయగ్రీవాచారి ఇందుకు చాలా శ్రద్ధ వహించారు.

పురపాలక సంఘం వారు ఒకటిన్నర ఎకరం భూమని విరాళం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ హలీం అధ్యక్షులుగా, డాక్టర్ ధర్మారావు కార్యదర్శిగా ధర్మశాల కమిటీ ఏర్పాటు జరిగినది. దీని నిర్మాణానికి పురపాలక సంఘం రు. 15 వేలు, జిల్లా పరిషత్ వది వేలు, స్థానిక ప్రముఖులు శ్రీ తోరం రెడ్డి అయిదు వేలు, శ్రీ చందా కాంతయ్య రు. 1,116లు ఇందుకు ఇప్పటికి విరాళాలుగా ప్రకటించారు.

వరంగల్‌లో ప్రపంచ ప్రజారోగ్య దినోత్సవం

వరంగల్, ఏప్రిల్12— కావన సభ్యులు శ్రీ బండారు నాగభూషణం అధ్యక్షతన జిల్లా ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యాన హన్మకొండ టౌన్‌హాల్‌లో ప్రపంచప్రజారోగ్యదినోత్సవం ఇటీవల జరిగినది. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం. ఎ. అన్సారి సభను ప్రారంభించారు. టౌన్ ప్లానర్ శ్రీ రామారావు, శ్రీ టి. ఎస్ మూర్తి డాక్టర్ ఖాదరి, శ్రీ జలీల్ అమ్జల్, శ్రీ కె. చంద్రమౌళీశ్వరరావు సభలో ప్రసంగించారు.

మధ్యాహ్నం ఎం. జి. ఎం. హాస్పిటల్ నుంచి టౌన్‌హాల్‌కు ఊరేగింపు జరిగినది.

దశాబ్దిపాటు కాంగ్రెస్ కార్యకర్తగా సేవలు

ఆ పిదపనే పదవి అని విశాఖలో శ్రీ లక్ష్మణదాసు హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 12— ఇక్కడి హార్బర్ యువజన కాంగ్రెస్ నూతన శాఖను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ బుకలాపు లక్ష్మణదాసు మొన్నప్రారంభిస్తూ, కార్యకర్త లందరు పరస్పర విభేదాలు విడచి సంస్థను పటిష్టం చేయడానికి, తద్వారా దేశ స్వాతంత్ర్యాన్ని పరిపుష్టి చేయడానికి కృషి చేయవలెనన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు పదవీ వ్యామోహం పనికిరాదని, కాంగ్రెసు సంస్థ ద్వారా దేశసేవ సేయడం చాలా అవసరమని భావించవలెనని, కార్యకర్తలు పది సంవత్సరాల వరకు క్రమశిక్షణతో సంస్థలో పనిచేసిన తదనంతరమే ఎమ్.ఎల్.ఏ., ఎం.పి ఇతర సీట్లు ఇవ్వడం జరుగుతుందని, అంత వరకు పదవీవ్యామోహం లక్ష్యం ఉండరాదని శ్రీ దాసు కార్యకర్తలకు హితవు చెప్పారు.

సౌత్ ఈస్టర్న్ రైల్వేమెన్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సిహెచ్. శశిభూషణరావు ప్రసంగిస్తూ, కాంగ్రెస్ మంత్రులు, ప్రముఖ నాయకులు కార్యకర్తలకు తగిన సహాయం చేస్తూవున్నప్పుడే కార్యకర్తలు భవిష్యత్తులో దేశాన్ని సక్రమంగా నడిపించగలరని, లేకుంటే ప్రమాదం రాగలదని హెచ్చరించారు. సమావేశానికి శ్రీ మసుకొండ వేంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. స్థానిక ప్రముఖ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు శ్రీ పి. మనవాలయ్య నాయుడు సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సింగిరపల్లి సూర్యారావు, కావన సభ్యులు శ్రీ కాటా సన్యాసినాయుడు, శ్రీయుతు కొమ్మూరు అప్పలస్వామి, ఆరాధ్యుల అప్పారావు, అప్పలరాజు ప్రసంగించారు. శ్రీ పీలా సంజీవరావు వందన సమర్పణ చేశారు.

విజయవాడలో టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, ఏప్రిల్ 12 — విజయవాడ బ్రాంచి మూడవ తరగతి అఖిల భారత టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న సాయంత్రం జరిగింది. నూతన సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు : శ్రీ జి ఎస్. ఓట్టు, ఉపాధ్యక్షులు . శ్రీ ఆంజనేయులు, కార్యదర్శి : శ్రీ కె. ప్రసాదరావు, సహాయ కార్యదర్శి . శ్రీ పి.వి.సి. శాస్త్రి, కోశాధికారి . శ్రీ వి. రామచారి, ఉపకోశాధికారి : శ్రీ వి. రాధాకృష్ణారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి . శ్రీ ఆర్. హజరత్, ఆడిటర్ శ్రీ పి. నాంచారయ్య. సభ్యులు శ్రీయుతులు ఎస్.వి. శాస్త్రి, ఎం. ఎ. హమీద్, ఎల్.ఎస్.ఆర్. మూర్తి, ఎం. షణ్ముఖరావు, మిస్ ఎస్. శేషమ్మ.

ఆకాశవాణి

గురువారం, ఏప్రిల్ 14 (శక 1888 చైత్ర 24)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, శుభోదయం, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ప్రాంజలి, 7.30 సంగీత శిక్షణ, 7.45 అల్లం కోటేశ్వరరావు : గోటువాద్యం, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30పి రమణకుమారి, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పి. రమణకుమారి, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, బాలవిహార్, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ప్రస్తుతాంశం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్యప్రకటనలు, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 చిత్రతరంగిణి, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఫోకస్, 10.30ఆంగ్లంలోవార్తలు, 10.35వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులోవార్తలు, 7.15 ప్రాంజలి, 7.30మీనాక్షి రామనాథన్, 7.45 సంగీతశిక్షణ, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.50 తెలుగులో వార్తలు, 2.01 సుగం సంగీత్, 2.20 అలీ హుస్సేన్ బృందం: కథానాయ్, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ప్రస్తుతాంశం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్యప్రకటనలు, 7.30 చతురంగం, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 సుబ్బలక్ష్మి సంగీతం, 8.50 పార్లమెంటులో నేడు, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి (మద్రాసుసుంచిరిలే)10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, నేటి భావన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

39.42 మీ(3355 కిలో సై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 మీనాక్షి రామనాథన్, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 8.30పత్రయ్య వదాలు, 8.50 హైదరాబాద్ ఎ వలె, 9.15 ఫోకస్, 9.30 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన నేటి భావన, జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

413.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళ గానం, 7.00 పుదియ పున్నై, 7.30 పన్నిరు తిరుమురై, 9.30 అరు సువై, 10.30 మధుర గీతం, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 12.30 ప్రాథమిక విద్యాంసుల కచేరీ1.40వార్తాగోష్ఠి, సా॥5.30 ఎమ్. రాధాకృష్ణన్ : వయొలిన్, 6.20 చిత్రగానం, 7.00 మధురగీతం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 శ్రోతలు కోరిన పాటలు, 8.30 ఈ మావిపు పాట, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 చిత్రగానం,11.55 ఆంగ్లంలో వార్తలు, 12.00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్—బి

211.3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాస్ ఎ వలె, మ॥ 12.00 మద్రాస్ ఎ వలె, 1.50 తెలుగులోవార్తలు, 2.00 మహిళా మండలి, సా॥ 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వాద్యసంగీతం, 7.30గీతమాలిక, 8.10 విరామసంగీతం, 8.15 అంజలి, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.50 పార్లమెంటులో నేడు, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 ఫోకస్, 10.50 వాతావరణ సూచన, జన గణ మన ప్రసారసమాప్తి.

పురపాలక సంఘాల మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు మొన్న విజయవాడలో ప్రారంభోత్సవం చేసిన శ్రీ సి రాజగోపాలాచారి కూరగాయల మార్కెట్టు భవనం

లెవీధాన్యంపై సేల్స్‌టాక్స్

బందరు మిల్లర్లు, వర్తకుల సంఘం విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఏప్రిల్ 12—

ప్రభుత్వం ఏజంట్ అయిన ఫుడ్ కార్పొరేషన్ వారికి లెవీ కింద మిల్లర్లు ఇస్తున్న 75 శాతం బియ్యంపై సేల్స్‌టాక్స్ విధించడం చట్ట విరుద్ధమని స్థానిక రైస్ మిల్లర్స్, మర్చంట్స్ అసోసియేషన్ విరసించినది.

నిన్న జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి ప్రెసిడెంట్ శ్రీ వేమూరి వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డ్‌వారు లెవీ బియ్యంపై సేల్స్‌టాక్స్ లేదనివి వరించారని, అయినా కమర్షియల్ టాక్స్‌వారు మిల్లర్లపై సేల్స్‌టాక్స్ విధించి బలవంతగా వసూలు చేయడం అన్యాయంఅని సమావేశంలో నిరసన తెలుపుతూ రెవిన్యూ మంత్రికి, బోర్డ్ ఆఫ్ రెవిన్యూవారికి, కమర్షియల్ అధికారికి తీర్మానాలు పంపారు.

వసూళ్ళుచేసిన మొత్తాన్ని వెంటనే మురపాలవలసినదిగా కూడా కోరుతూ తీర్మానించారు.

బందరులో 'లాల్‌బహదూర్ పురం' నామకరణకు నిర్ణయం

బందరు, ఏప్రిల్12— బందరు పురపాలక సంఘం బుట్టయసేట సెంటర్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్‌వరకు, కోటనారి తుప్పలనుంచి డి. వి. సుబ్బారావు రోడ్ హద్దు వరకుగల ప్రదేశానికి "లాల్‌బహదూర్ పురం" అని నామకరణం చేయడానికి తీర్మానించారు.

బుట్టయసేట సెంటర్‌లో లాల్‌బహదూర్ ద్వారం నెలకొల్పడానికి, ఆయన శిలా విగ్రహం ప్రతిష్ఠించడానికి మాజీ కౌన్సిలర్ శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తి కార్యక్రమం రూపొందిస్తున్నారు.

బందరులో దొంగతనాలు

బందరు, ఏప్రిల్ 12—ఇటీవల ఇక్కడ, పరిసర ప్రాంతాలలో మైకళ్ళు దొంగతనాలు పెచ్చుపెరిగాయి.

వేసవి అవడంవల్ల బయట పడుకునే రోజులు వచ్చిన కారణంగా ఇంటి దొంగతనాలు కూడా పెరిగాయి. ముఖ్యంగా చిలకలపూడి, ఇంగ్లీష్‌పాలెం, సర్కిల్ పేటలో దొంగతనాలు జరుగుతున్నాయని తెలియవచ్చింది.

బందరులో 'ప్రపంచ అవగాహన వారోత్సవం'

మచిలీపట్నం, ఏప్రిల్ 12—ప్రజలు పరస్పర అవగాహనతో ఒకరి కొకరు తోడ్పడుతూ దక్షిణ అభివృద్ధిని సాధించవచ్చునని కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ సి. మురహరిరావు ఇటీవల ఇక్కడ అన్నారు. "ప్రపంచ అవగాహన వారోత్సవం" సందర్భంగా స్థానిక టౌన్ హాల్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ శ్రీమురహరిరావు పైవిధంగా అన్నారు.

క్లబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ తురగా వెంకటరావు సభకు అధ్యక్షత వహించారు.

"ప్రపంచ అవగాహన వారోత్సవం" అవశ్యకతను శ్రీ వై.ఎస్. నారాయణ వివరించారు.

రెవరెండ్ ఎబ. హోలోనెన్ శ్రీ దేవిడ్ ప్రెంతాం, శ్రీ దేవిడ్. ఆర్. ఎలియట్ ప్రభృతులు ప్రసంగించారు. కుమారి వయోలేట్ మే కూడా సభలో ప్రసంగించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ జి.వి. గున్నయ్య చెట్టి వందన సమర్పణ చేశారు.

స్టాంప్ వెండరు పరారీ

మచిలీపట్నం, ఏప్రిల్ 12—బందరు హెడ్‌పోస్టాఫీసులో స్టాంప్ వెండరు శ్రీ కొల్లా కృష్ణారావు రు. 364 ల సొమ్ముతో పరారయినట్లు తెలుస్తున్నది. రాబర్ట్‌సన్ పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

పరారయిన స్టాంప్ వెండర్ ఈ నెల నలుగవ తేదీన అదే ఆఫీసులో పని చేస్తున్న మరొక స్టాంప్ వెండరు నుంచి రు. 350 విలువగల స్టాంపులు, తదితర పోస్టల్ వస్తువులను తీసుకొని పరారయినట్టు చెబుతున్నారు.

పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎస్. ఎన్. రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

కంచికోడూరులో సహకార గిడ్డంగి ప్రారంభోత్సవం

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామ ప్రసాద్‌చే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మచిలీపట్నం, ఏప్రిల్ 12— ఇక్కడకు సమీపంలోవున్న కంచికోడూరులో 15 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన సహకార గిడ్డంగులకు రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ వై. శివరామ ప్రసాద్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

కంచికోడూరు మల్టీ పర్పస్ సహకార సంఘం ఆధ్వర్యాన జరిగిన ఉత్సవంలో మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ గిడ్డంగులకు ప్రారంభోత్సవం చేశారు.

కంచికోడూరులోనే రు. 4500 వ్యయంతో నిర్మించిన వంతెనకు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ టి వి రాపువులు ప్రారంభోత్సవం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో రు. 3000 లను బందరు సమితి భరించింది. తక్కిన 1050 రూపాయలను గ్రామ పంచాయతీ, గ్రామస్తులు కలిసి భరించారు.

కంచికోడూరు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ కె. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

బందరు వార్ఫ్‌రోడ్

మంత్రి శ్రీ రాపువులుచే పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 12 — బందరు రేవును పరిశీలించడానికి రేవుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ టి. వి. రాపువులు మొన్నవచ్చి, కొత్త వార్ఫ్ రోడ్‌ను పరిశీలించారు. మంత్రితో బందరు ఓడరేవు అభివృద్ధిసంఘం కన్వీనర్ శ్రీ మండలి వెంకట కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామి నాయుడు, రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ మునుమూరి జగన్నాథరావు ప్రభృతులు కూడా వున్నారు.

వచ్చే నెలాఖరికి కొత్త వార్ఫ్ రోడ్ నిర్మాణం పూర్తికాగలదు. కొత్త వార్ఫ్‌ను ఎనిమిదివేల చతరపు అడుగులలో నిర్మిస్తారు.

పడవల సౌకర్యార్థం కొత్త జట్టీల నిర్మాణం లక్ష రూపాయల వ్యయంతో జరగనున్నట్టు మంత్రి చెప్పారు. రెండు లక్షల 50 వేల ఖర్చుతో గోడౌన్ల నిర్మాణం జరగగలదని అంచనా వేశారు.

రైల్వే వారు పది లక్షలు, పోర్ట్ డిపార్ట్‌మెంట్ వారు పది లక్షల ఖర్చు భరించి రైల్వేను నిర్మించవలెనని, మరి ఎనిమిది లక్షలతో డ్రైడాక్ నిర్మాణం చేయవలెనని శ్రీ మండలి వెంకటకృష్ణారావు కోరారు.

బార్ నిర్మాణం సత్వరమే పూర్తి కావలెనని, లేకుంటే పడవలు దెబ్బతిని రేవు వ్యాపారానికి అంతరాయం కలుగుతుందని శ్రీ మునుమూరి జగన్నాథరావు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

స్టేట్ పోర్ట్ ఆఫీసర్ శ్రీ సత్యానందం మంత్రి వెంట వున్నారు.

"కెనెడీ రోడ్" బాగుసేతకు మంత్రి హామీ

రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ తాళేటి వీరరాపువులు ఇక్కడకు వచ్చిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామినాయుడు, భారత్ సేవక్ సమాజ్ జిల్లా చైర్మన్ శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు, స్థానిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.కె మాధవ్ ఆయనకు చలవాల్లి రోడ్‌ను చూపారు. ఏడు మైళ్ళ విస్తీర్ణంగల ఈ రోడ్‌కు ఇటీవల "కెనెడీ రోడ్"అని నామకరం చేసిన విషయం "ఆంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే.

రోడ్ బాలకాలంనుంచి అధ్వాన్న స్థితిలో గోతులుపడి వున్నది. హైవేస్‌వారు తీసుకుంటామని అనడమేగాని ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. ప్రజలు రుసుము ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి ఏడుమైళ్ళ రోడ్‌ను స్వయంగా పరిశీలించి వెంటవున్న హైవేస్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఇ. జి. కె. కృష్ణమూర్తిని అందవాకు పంపమని ఆదేశించారు.

కెనెడీ రోడ్‌ను తమకు అప్పగించుట తీసుకొని కొత్తరోడ్ నిర్మాణ చేయగలరు అయన హామీ ఇచ్చారు

కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలసమావేశం

కృష్ణాజిల్లా భారత్ సేవక్‌సమాజ్ కార్యకర్తల మహాసభ స్థానిక సోషల్ వెల్ఫేర్ భవనంలో మొన్న జరిగినది. మంత్రి శ్రీ తాళేటి వీరరాపువులు సభనుప్రారంభిస్తూ భారత్ సేవక్ సమాజ్ చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసించారు. పార్లమెంట్ సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామి నాయుడు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు ప్రసంగించిన పిదప జిల్లా భారత్ సేవక్ సమాజ్ చైర్మన్ శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు తమ జిల్లాలో అమలుపరచిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.

చేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వం విధానాలు

ఆందోళనకరమని చేనేత కాంగ్రెస్ తీర్మానం

నూళ్లపై అధికసుంకాల విధింపుకు విజయవాడలో రాష్ట్ర కార్యవర్గం నిరసన

విజయవాడ, ఏప్రిల్ 12—

"చేనేత, తదితర చేతి వృత్తుల వారి బ్రతుకును దుర్భరం చేస్తున్న విధానాల ఫలితంగా ప్రజాస్వామికానికి ఏర్పడగల ప్రమాదాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గుర్తించవలె" నని నిన్న ఇక్కడ సమావేశమయిన ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించినది.

చేనేత పరిశ్రమ, తదితర చేతి వృత్తులకు సహాయపడకుండే రానున్న జనరల్ ఎన్నికలలో రాజ్యాధికారం చేపట్టివున్న కాంగ్రెస్ బలహీన పడగలదని హెచ్చరిస్తూ కార్యవర్గం ఒక సుదీర్ఘ తీర్మానం ఆమోదించినది. సభకు ప్రెసిడెంట్ శ్రీ తాళ్ళకోటి వీరయ్య అధ్యక్షత వహించారు.

చేనేత పరిశ్రమ వినియోగిస్తున్న నూళ్ళపై ప్రభుత్వం ఇటీవల విధించిన సుంకాల ఫలితంగా నూళ్ళ ధరలు ఆకాశాన్నంటి, చేనేత వస్త్రాల అమ్మకం మందగించడం, చేనేత పారిశ్రామికులలో వ్యాపిస్తున్న నిరుద్యోగం మొదలయిన వివిధ సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగు ప్రతిపాదనలు ప్రభుత్వంముందు పెట్టడానికి విజయవాడలో ఈనెల 23 వ తేదీన చేనేత పారిశ్రామికులు, చేనేత వస్త్రోత్పత్తిదారులు, నూలు, రంగుల వర్తకులు, చేనేత పరిశ్రమతో సంబంధంగల ఇతర అనుబంధవృత్తుల ప్రజాప్రతినిధుల మహాసభను జరుపడానికి నిర్ణయించాము.

చేనేత పారిశ్రామికులకు కనీస వేతనాలు నిర్ణయించడానికి వేతన నిర్ణాయక సంస్థను నియమించవలసిన అవసరాన్ని పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వం నియమించిన పరిశీలక బృందం రానున్న సందర్భంలో ఒక విజ్ఞప్తిని అందచేయడానికి అన్ని జిల్లాల ప్రతినిధులతోకూడిన ఒక సంఘాన్ని చేనేత కాంగ్రెస్ నియమించినది. ఈ సంఘం ఈ నెల 26వ తేదీన విజయవాడలో సమావేశమవుతుంది.

శాసన సభలలోను, పార్లమెంట్‌లోను చేనేత, తదితర చేతి వృత్తులకు జరగాల్సిన ప్రతిపత్తిపై ప్రాతినిధ్యం కల్పించవలెనని ఆంధ్ర ప్రాంతంలో శాసన సభకు 24, పార్లమెంట్‌కు మూడు స్థానాలలో చేనేత పారిశ్రామికుల అభ్యర్థులను నిలబెట్టవలెనని కాంగ్రెస్‌ను కోరుతూ సమావేశం మరొక తీర్మానం చేసినది.

"తాత్కాలిక బస్ పర్మిట్లను వెంటనే మంజూరుచేయాలి"

విజయవాడ సిటీబస్ ప్రయాణీకుల సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 12—"విజయవాడ పట్టణంలో సిటీబస్ ప్రయాణీకుల సౌకర్యార్థం తాత్కాలికంగా కొన్ని కొత్తరూట్లలో బస్సులను నడపడానికి ప్రభుత్వం అనుమతించింది. ఈ తాత్కాలిక రూట్లలో బస్సులను నడపడానికి దరఖాస్తులను పంపవలసిందిగా విజయవాడ ఆర్. టి. ఓ. ప్రకటించారు. కాని బస్ యజమానులు కొందరు తాత్కాలిక రూట్లకోసం కాకుండా, శాశ్వత రూట్లకోసం దరఖాస్తు చేసినట్టు తెలుస్తున్నది. తాత్కాలిక పర్మిట్లను రద్దు చేయడానికి ప్రస్తుతం ఈ ప్రతిపాదన చేయడం జరిగింది.

తాత్కాలిక పర్మిట్లను వెంటనే ఇవ్వవలసిందే, శాశ్వత రూట్లను నలుగు, మూడు నెలల తర్వాత మాత్రమే మంజూరు చేస్తారు. ఆ విధంగా జరిగే పక్షంలో పెద్

వీరవల్లిలో టెలిఫోన్ తీగల అపహరణ

నేరస్తులు ప్రయాణిస్తున్న టాక్సీపై పోలీసుల దాడి : నలుగురి అరెస్టు

విజయవాడ, ఏప్రిల్ 12—

టెలిఫోన్ తీగలను కత్తిరించి టాక్సీలో తీసుకొని వెడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు నిన్న తెల్లవారు ఝామున వీరవల్లి వద్ద అరెస్టు చేశారు

ఈ నలుగురు వ్యక్తులు నిన్న తెల్లవారు ఝామున ఎ. పి. టి. 5155 నంబరు గల టాక్సీలో వీరవల్లి వచ్చినట్లు తెలుస్తున్నది. వీరు వీరవల్లిలో రెండువ్వర మైళ్ళ పొడవు గల తీగను కత్తిరించి టాక్సీలో వెడుకుండగా వీరవల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ వారిని అటకాయించి వీరి దగ్గరవున్న టెలిఫోన్ తీగను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి బాధ్యులయిన ఆ నలుగురిని కూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఆ నలుగురు వ్యక్తులు కత్తిరించుకొని తీసుకొని వెడుతున్న రాగితీగ కిలో రు 1030 లకు పైగా వుంటుందని తెలుస్తున్నది.

రాష్ట్రంలో ఈ విధంగా టెలిఫోన్ తీగల దొంగతనం జరగడం పరిపాటయిన కారణంగా పోలీసులు ఈ దొంగతనాలను అరికట్టడానికి [illegible] తున్నారు.

నిన్న [illegible] టాక్సీకోసం వచ్చిన వారు [illegible] లోగడ జరిగిన అనేక టెలిఫోన్ తీగల దొంగతనాలకు బాధ్యులని తెలుస్తున్నది.

డాక్టర్ డి.ఎస్.పి. శ్రీ కె.సీతారామయ్య పర్యవేక్షణలో వీరవల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వి. [illegible]ణరావు ఈ దాడిని నిర్వహించారు.

ప్రస్తుతం [illegible] నలుగురు వ్యక్తులపై వీరవల్లి పోలీసులు కేసును నమోదుచేశారు. వీరవల్లి స్టేషన్ [illegible] ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వి. రమణ [illegible] పు [illegible] స్తున్నారు

50 వేల ఖర్చుతో ప్రసూతి కేంద్రం భవన నిర్మాణం

విజయవాడ ప్రముఖుల నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 12— పట్టణంలోని అధికార, అనాధికార ప్రముఖులు నిన్న సాయంత్రం తాలూకా ఆఫీస్‌లో సమావేశమై 50 వేల రూపాయల ఖర్చుతో ప్రసూతి కేంద్రానికి భవనాన్ని నిర్మించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ భవనంలో ఒక భాగంలో కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

భవనాలను త్వరలో నిర్మించడానికి అవసరమయిన నిధులను పురప్రముఖుల నుంచి సేకరించాలని విజయవాడ బ్రాంచి రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు తీర్మానం చేయబడిందని విజయవాడ బ్రాంచి అధ్యక్షుడు తెలియజేస్తున్నారు.

మంచినీటి కోసం ప్రజలచే రైలుబండి అటకాయింపు

కర్నూలు జిల్లా, బైవన్‌హాల్ వద్ద జరిగిన సంఘటన

హైదరాబాద్, ఏప్రిల్12— కర్నూలు జిల్లా, బైవన్‌హాల్ రైల్వేస్టేషన్‌వద్ద గత శనివారంనాడు కొంతమంది గ్రామస్తులు రైలును ఆపి ఇంజన్ డ్రైవర్‌ను నీరు ఇవ్వవలసినదిగా కోరినట్లు నిన్న ఇక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది. ఆయా గ్రామాలలో తీవ్రమయిన నీటి కొరత ఏర్పడడం కారణంగా ప్రజలు నీటి కోసం రైలును అడ్డగించినట్లు తెలుస్తున్నది.

కాని తరువాత పోలీసులు వెళ్లి పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. ఆ గ్రామాలలో మంచి నీటికి కొరత ఏర్పడిన దృష్ట్యా జిల్లా కలెక్టర్ కొన్ని చోటిలో నీటిని ఆయా గ్రామాలకు పంపారని, అయితే ఆ నీరు గ్రామస్తులకు సరిపోలేదని తెలుస్తున్నది.

ఈ విధమయిన అనిశ్చిత పరిస్థితులు ఏర్పడకుండా నివారించడానికి ఆ మార్గాన ప్రయాణించే రైలు బండ్లలో రైల్వే రక్షణ దళం, రిజర్వ్ పోలీసులను కావలా వుంచుకున్నారు.

పది వ్యవసాయ ప్రసార కేంద్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— వ్యవసాయ సమాచారాన్ని విస్తృతంగా ప్రసారం చేసే నిమిత్తం రాష్ట్రంలో పది వ్యవసాయ ప్రసార కేంద్రాలను నెలకొల్పుతున్నట్టు సమాచార, ప్రసార శాఖ స్టేట్ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నిన్న లోకసభలో తెలిపారు.

కొందరు సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధనకు శాస్త్రీయ విధానాలను అవలంబించడాన్ని గురించి రైతులకు వివరించే నిమిత్తం రేడియో, ఫిల్మ్‌లు, పోస్టర్లు, నాటకాలవంటి వాటిద్వారా ప్రచారం జరుగుతున్నదన్నారు.

ఇదిగాక వ్యవసాయాభివృద్ధి పద్ధతులపై చర్చలను ప్రోత్సహించడానికై మొత్తం దేశంలో 12800 రేడియో గ్రామీణ గోష్ఠులు ఏర్పాటైనవన్నారు.

రాష్ట్రంలో గాంధీ జయంత్యుత్సవాల నిర్వహణకు కమిటీ

గవర్నరు అధ్యక్షతన ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12 — గాంధీజయంత్యుత్సవాల నిర్వహణకు గవర్నర్ శ్రీ వట్టం దానమైనై చైర్మన్‌గా ఒక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కమిటీ కార్యవర్గంలో శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, బి. వి. సుబ్బారెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎమ్. ఆర్. అప్పారావు, మీర్ అహ్మద్ అలీఖాన్, డాక్టర్ జి. ఎస్. మెల్కోటే, మద్దిమదర్సనం, తెన్నేటి విశ్వనాథం, ఎ. వెంకటేశ్వర్లు, గౌతు లచ్చన్న, నలుగురు వైస్ ఛాన్సలర్లు వున్నారు. జయంత్యుత్సవ కమిటీలో మొత్తం 26 మంది సభ్యులు వున్నారు.

గాంధీ జయంత్యుత్సవాలు 1969వ సంవత్సరంలో జరగనున్నప్పటికీ, ఉత్సవాలను సక్రమంగా జరపడానికి పెద్దఎత్తున సన్నాహాలు చేసేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది.

ఆహారధాన్యాల వాణిజ్య సంస్థ చట్టం

సవరించవలసిన అవసరంలేదని ప్రభుత్వం భావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—భారతీయ ఆహారధాన్యం వాణిజ్య సంస్థ నర్వీసులోకి వెళ్ళే ఆహార శాఖోద్యోగులు ప్రస్తుతం వారు పొందుతున్న ఏ సదుపాయాలను కోల్పోకుండా చూడాలన్నదే ప్రభుత్వం అభిమతమని ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఏ. గోవిందమీనన్ నిన్న లోకసభలో చెప్పారు.

శ్రీయుతులు సురేంద్రనాథ్ ద్వివేది నాథ్‌పాయ్‌ల ప్రశ్నలకు అయన సమాధానమిస్తూ ఇందుకు ఎలాంటి చర్యలు గైకొనాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఇందునిమిత్తం ఆహారధాన్యాల వాణిజ్య సంస్థ చట్టాన్ని సవరించాలని ఉద్యోగుల ప్రతినిధులు కోరుతున్నారని, సవరణ అవసరం లేకుండా ఈ ఏర్పాటు చేయవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.

ప్రాంతీయ ఆహార శాఖ రైతుకార్డులకు చెందిన 16 వేల మంది ఉద్యోగులను తగ్గించనున్నట్లు వచ్చినవార్త నిజంకాదని అయన వివరించారు.

జాడతెలియని భారత సైనికులు

నిర్ణీతకాలంలో రాకపోతే మరణించినట్టు పరిగణన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 — రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. ఎం. భామన్ నిన్న లోకసభలో మాట్లాడుతూ ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన సంఘర్షణలో జాడ తెలియకుండా పోయిన సైనికులు నిర్ణీతకాలంలో తిరిగి రాకపోతే వారు మరణించినట్టు భావించబడుతుందని, నిబంధనలప్రకారం వారి కుటుంబాలకు సత్వర పరిహారం యివ్వగలమని అన్నారు.

ఇంకా 490 మంది జాడ తెలియవలసి వున్నదని అయన చెప్పారు.

ధరవరలు

విజయవాడ, ఏప్రిల్ 12—

ధాన్యం ధరలు

అక్కుళ్ళు 75 కిగ్రా	29-25
సంబర్లు (కిచిడి)	35-25

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కిగ్రా	76-02
అక్కుళ్లు	63-45

అపరాలు

కందులు కొత్తవి 100 కిగ్రా	77-50
మినుములు కొత్తవి	77-50
పెసలు కొత్తవి	90-00
శనగలు	121-11
వేరుశనగకాయ	129-26
వేరుశనగమానె	386-00
వేరుశనగపప్పు	193-75

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	270-00
పాతవి	320-00
పాలకొల్లులో కొత్తవి	275-00
పాతవి	305-00
అమలాపురం పాతవి	300-00
కొత్తవి	250-00

బులియన్ మార్కెట్

బంగారం 1 కిలోగ్రాము	362-00
,, 10 గ్రాములు	3-70

మద్రాసు మార్కెట్

ఓపెనింగ్

మద్రాసు, ఏప్రిల్ 12—

వేరుశనగమానె	380-00
అముడం మానె	300-00
వేరుశనగనింది	40-00
వేరుశనగపప్పు	148-00

ఢిల్లీలో ఆంధ్ర బ్యాంకి శాఖకు ఉప రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ ప్రారంభోత్సవంచేసి, శుభాకాంక్షలు తెలియజేస్తున్నప్పటి దృశ్యం. బ్యాంకి చైర్మన్ శ్రీ కె. ఎస్. దత్ ఆసీనులై వున్నారు

ఐ. జె. 2,410 రకం కొత్త వరి వంగడం

తైచుంగ్ నేటివ్ కంటె మెరుగైనదని రాజేంద్రనగర్ ప్రయోగంలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12—

తైచుంగ్ నేటివ్-1 వరి ఇచ్చే దిగుబడికన్నా ఐ జె 2410 వరి వంగడం ఇంకా ఎక్కువ దిగుబడి నివ్వగలదని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన ప్రయోగాల ద్వారా వెల్లడయింది

ఈ మేలిరకం వరివంగడంపై ఇప్పుడు పెద్ద ఎత్తున ప్రయోగాలు జరపుతున్నారు అవి పూర్తవు ఫలితాలను నిర్ధారించినట్టయితే ఆంధ్రప్రదేశ్ రైతులను ఈ వంగడం అధికంగా ఆకర్షించగలదు.

తైచుంగ్ నేటివ్-1 వరికన్న, అధిక పలసాయాన్నిచ్చే ఈ మేలిరకం వంగడానికి ఐ.జె. 2410 అని నామకరణం చేశారు. హెక్టారుకు ఈ రకం వరి 4480 కిలోల ధాన్యాన్ని దిగుబడి నిచ్చింది. మొత్తం హెక్టారుకు దిగుబడివచ్చిన ధాన్యం ఖరీదు రు. 2106/- లు.

అయితే తైచుంగ్ నేటివ్-1 వరి హెక్టారుకు 4181 కిలోల ధాన్యమే దిగుబడి అయింది. తద్వారా వచ్చిన ఆదాయం రు. 1,631 మాత్రమే.

నాలుగు రకాల ప్లాటులలో వేర్వేరు ఎరువుల మిశ్రమంతో ఈ వరిపై జరిపిన ప్రయోగాలవల్ల పైవిధంగా రాబడి రాగలదని వెల్లడయింది.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అనుబంధంగా వున్న వ్యవసాయ కళాశాల వ్యవసాయార్థికశాఖ క్రింద పైవంగడంపై పరిశోధన, ప్రయోగాలు జరిగాయి. వ్యవసాయ అర్థికశాఖ ప్రధానాధ్యాపకులు శ్రీ ఆర్. సూర్యనారాయణరావు పర్యవేక్షణలో శాఖ సిబ్బంది ప్రయోగాలను నిర్వహించారు.

మద్రాసుకు చెందిన ఈ ఐ. జె. 2410 వరి వంగడానికి కూడా తైచుంగ్ నేటివ్ వరికివలె హెక్టారు పొలానికి 45,90.135 కె. జి.ల నత్రజని ఎరువులను వేయాలి 45,90 కె జి.ల నత్రజని వాడినప్పుడు ఐ.జె 2410, తైచుంగ్‌నేటివ్‌కన్న ఎక్కువ ధాన్యాన్ని దిగుబడిని ఇచ్చింది. కాని నత్రజని ఎరువులను హెక్టారుకు 135 కె జి లను ఉపయోగించినప్పుడు. తైచుంగ్‌నేటివ్ దిగుబడి హెక్టార్‌కు 6053 కె జి. అయితే. ఐ.జె. 2410 దిగుబడి హెక్టార్‌కు 5763 కె. జి లు మాత్రమే వచ్చింది. అయితే రెండింటికి ఈ స్థాయిలోవున్న వ్యత్యాసం చాలా స్వల్పమని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

ఐ.జె. 2410 వరికి హెక్టారుకు 90 కె జి ల నత్రజని ఎరువులను వినియోగించినప్పుడు హెక్టారుకు 52 1 కె.జి ల దిగుబడి వచ్చింది దానివల్ల ఆదాయం రు. 2,032/-లుగా చేరినది. కనుక 45 కె.జి. ల నత్రజని ఎరువుల ఈ రకం వరి సాగుబడికి తగినదిగా భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఆహారకొరత ఏర్పాడిన దృష్ట్యా. ఈ రకమగు వరి సాగుబడి చేస్తే అధిక పలయాసాన్ని ఇవ్వగలవు.

ఈ ఐ. జె. 2410 వరి వంగడంలో వున్న ఇంకొక సుగుణమేమంటే, ఇది తైచుంగ్ వరికన్న ఎక్కువ గడ్డి వస్తుంది. పైగా దానికి బాక్టీరియల్ బ్లైయిట్ వంటి వ్యాధులను నిరోధించే గుణం కలదు.

ఐ. జె 2410 వరి ప్రయోగాత్మక సాగుబడిలో ఎరువులతోపాటు ఫాస్ఫారిక్ యాసిడ్ నుకూడా మిశ్రమంచేసి వాడినట్టు రీసెర్చి అసిస్టెంట్‌లు తెలియజేశారు.

మొదట జరిపిన ప్రయోగాలు సత్ఫలితాన్నిచ్చాయని, ప్రస్తుతం రెండు ఎకరాలు విస్తీర్ణంగల స్థలంలో ప్రయోగాలను జరుపుతున్నారని, వీటి ఫలితాలు వచ్చే మే నెలాఖరుకు తెలియగలవని వారు చెప్పారు.

ప్రస్తుతం దేశంలో ఆహార అవసరాలకు అధికోత్పత్తిని సాధించవలసిన అవసరం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వివిధ రకాల ఆహారపదార్థాలపై ప్రయోగాలను నిర్వహిస్తున్నది.

పశ్చిమ గోదావరిలో తైచుంగ్ నేటివ్1

డాక్టర్ ఫ్రీమన్‌చే పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 12— రాక్‌ఫెల్లర్ వ్యవస్థకు చెందిన అభివృద్ధి కోర్డినేటింగ్ స్కీమ్ సహోద్యోగి డాక్టర్ వేనే ఫ్రీమన్ ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో "తైచుంగ్ నేటివ్-1" వరిపొలాలు చూచి తమ సంతృప్తి ప్రకటించారు. ఆయన అవంట. పాలకోడేరు పొలాలు పరిశీలించారు

శ్రీ ఫ్రీమన్ పశ్చిమ గోదావరి జిల్లా రైతులందర్నీ క్లబ్‌లో ప్రసంగిస్తూ జాతీయ విత్తనాల వ్యవస్థవలె క్లబ్‌కూడా విత్తనాలు సేకరించి కోరిన రైతులందరికి అందచేయగలనని సూచించారు.

టన్నేటి క్లబ్ కార్యదర్శి శ్రీ టి. కె. ఆర్. శర్మ ధన్యవాదాలు క్లబ్ అలాచేయలేక పోతున్నదని వెల్లడించారు.

డాక్టర్ ఫ్రీమన్ అందుకు సమాధానమిస్తూ ప్రభుత్వం, తదితర వ్యవస్థలనుంచి విత్తనాల సేకరణకు అప్పుతెచ్చుకోవచ్చునని సూచించారు.

కన్యాకుమారి జిల్లాలోని మీనముట్టివద్ద వన్నెండు కోట్ల కొడయార్ హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా కొనసాగుతున్నట్టు నాగర్‌కోయిల్ వార్త.

క్రీడాభిరామం

క్రీడాభిరామం :

క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు

బొంబాయి, ఏప్రిల్ 12— గత 1964 అక్టోబరులో జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించిన భారత జట్టు క్రికెట్ కారులు 16 మందికి బంగారు పతకాలను మహారాష్ట్ర గవర్నరు డాక్టర్ పి. వి. చెరియన్ నిన్న ప్రదానం చేశారు

వారిలో ముగ్గురికి రు 5000/- ల చొప్పున నగదు బహుమతి లభించింది అఖిల భారత క్రికెట్ క్లబ్ మైదానంలో జరిగిన ఉత్సవంలో ఈ బహుమతులను మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ అందజేశారు.

వి. ఎల్. మంజ్రేకర్, ఆర్.ఎన్. సూర్తి, సి. జి. బోర్డేలకు బంగారు పతకంతోపాటు రు. 5000 ల నగదు బహుమతి కూడా లభించింది.

భారత జట్టుకు నాయకత్వం వహించిన పటౌడీనవాబ్, డి. ఎన్. సర్దేశాయ్, ఎ. ఎల్. మంజ్రేకర్, హనుమంత్‌సింగ్, ఆర్. ఎన్.సూర్తి ఆర్. జి. సర్దేశాయ్, ఇంద్రజిత్‌సింగ్, అబ్బాస్‌అలీబేగ్, రమాకాంత్ దేశాయ్ పరోక్ ఇంజినీర్ ప్రభృతులు ఉత్సవానికి హాజరయ్యారు.

ఆస్ట్రేలియా పై విజయం సాధించిన భారత జట్టులో సి. జి. బోర్డే, ఎమ్. ఎల్ జయసింహ, ఎన్. దురానీ, బి. ఎస్.చంద్రశేఖర్, వి. సుబ్రహ్మణ్యం, ఏ. జి. కృపాల్‌సింగ్ మున్నగు క్రీడాకారులు ఉత్సవానికి హాజరు కాలేదు.

మహారాష్ట్ర స్టేట్ నేషనల్ స్పోర్ట్స్ ఫండ్ నుంచి ఈ బహుమతులను ఇచ్చినట్టు సంస్థ ప్రెసిడెంట్ శ్రీ డి. ఎన్. దేశాయ్ తెలియజేశారు.

ఉప్పులూరులో ఏప్రిల్ 15 వ తేదీన యర్రా చంద్రరావు, శ్రీ గంధం శ్రీరామమూర్తి, శ్రీ ఇర్రంకి వరలక్ష్మీమూర్తికి సన్మానం జరుగుతుంది. శ్రీ వసిల సూర్యచంద్రరావుసన్మానసభకుఅధ్యక్షతవహిస్తారు. తదుపరి "మనవ విజయం" జరుగుతుంది ప్రముఖకవులు పాల్గొంటారు.

లక్నోలో అఖిల భారత స్థాయిలో వాలీబాల్ పోటీలు

పాల్గొనే ఆంధ్ర జట్టుకు యాదగిరి నాయకత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 12— లక్నోలో ఈ నెల 14 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అఖిల భారత పోస్ట్, టెలిగ్రాఫ్ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్ర జట్టుకు యాదగిరి నాయకత్వం వహిస్తారని తెలుస్తున్నది.

టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్రజట్టులోని క్రీడాకారులు: జమీల్ అహ్మద్, వెంకటరెడ్డి, రామమోహన్, గులాం అహ్మద్, అవినీష్, హరినారాయణరెడ్డి, బాబయ్య.

జట్టులోని క్రీడాకారులందరూ హైదరాబాద్ టెలిఫోన్స్‌కు చెందినవారే

14వ తేదీన జరిగే పోటీలలో మధ్యప్రదేశ్ జట్టుతో ఆంధ్రజట్టు ఆడుతుంది. శ్రీ ఆర్. ఎస్. ఎల్లారావు జట్టువెంట లక్నోకు వెడతారు.

తుని మునిసిపాలిటీ ఎగ్జిక్యుటివ్ కమిటీకి సభ్యుల ఎన్నిక

తుని, ఏప్రిల్ 12—తుని మునిసిపాలిటీ ఎగ్జిక్యుటివ్ కమిటీ సభ్యులుగా ఏడవ తేదీన జరిగిన సమావేశంలో శ్రీయుతులు పొలిమేర రామునాయుడు, ఎన్. లోవరాజు, పాండ్రంగి ప్రసాదరావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్టు చైర్మన్ శ్రీ ఎన్. ఆర్. వి. వి. ఎస్. ఎస్. జగపతిరాజు తెలియచేశారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 12 - స్థానిక పురపాలక సంఘం వారు చైర్మన్ డాక్టర్ కోడే వెంకటరావు అధ్యక్షతన మొన్న సమావేశమై ఎగ్జిక్యుటివ్ కమిటీకి సర్వశ్రీ చలం చర్ల సత్యనారాయణ, చింతకాయల కొండలరావు, పి. బంగారయ్యను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

వ్యవసాయాభివృద్ధిని సాధించాలని అనుకుంటున్నారా?



మేము ఉత్పత్తిదారునికన్నా ఇంకా ఎక్కువ సేవ చేస్తాము

—అమ్మకం, అమ్మకం తర్వాత సర్వీసు



దిగువ కంపెనీలకు మేము డిస్ట్రిబ్యూటర్లము

1. ఎల్‌సిజి ఇండస్ట్రీస్, కోయంబత్తూరు
వ్యవసాయ పనిముట్లకు, యంత్రాలకు
2. కోస్సల్ అండ్ కో., కాన్పూరు
వ్యవసాయ పనిముట్లు ఉద్యానవన పనిముట్లకు, పల పుష్ప మరియు వృక్ష సంరక్షక పరికరములకు
3. కార్తికేయ ఫౌండ్రీ, కోయంబత్తూర్
ఎలక్ట్రిక్ మోటార్లు మోనో బ్లాకులు సెంట్రిఫ్యుగల్ పంపులు; ఫుట్ వాల్వులకు
4. ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రై. లిమిటెడ్ - బొంబాయి
జెమ్ మోటార్లు మోనో బ్లాకులకు
5. కేసీ అండ్ కో [ప్రై] లి., బొంబాయి
కేసన్స్ ఎలక్ట్రిక్ మోటార్లకు

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర జిల్లా లన్నిటిలో డీలర్లు కావలెను

కృషి సేల్స్ అండ్ సర్వీస్

తంతి : TILLER నెం. 4/5, దుర్గాభవన్ రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ ఫోన్ : 75089

దిగువ తెలిపిన వాటికి సోల్ సెల్లింగ్ ఏజెంట్లు

కృషి ఇంజన్లు, పంపుసెట్లు, పవర్ టిల్లర్స్, ఆటో ట్రాలీలు మొదలైనవి.

KIRON

దక్షిణ భారతీయ రుచికి

జి.పి. ఇంగువ

మూడో సైజు మిస్సీ

గోపాలజీ అండ్ కం. 218, పాన్యూరి స్ట్రీట్ కొంతకాలానికి కడప వారకలో డిస్ట్రిబ్యూట్లు!

గోపాలజీ అండ్ కం 203, గోవిందప్పనాయక్ స్ట్రీట్, పోస్టుబాక్స్ నం. 1255, మద్రాస్-1.

అన్ని ప్రొవిషన్ స్టోరులందును లభించుచున్నది

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2. Editor: Narla Venkateswara Rao.